నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



గురువారం 20-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 68 రూ॥ 6.00




# కొనలేం...తినలేం!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




- ఉల్లి ఘాటు..వెల్లుల్లి కాటు.
- కారం మండిపోతోంది.
- ఎండు మిర్చి ఏడిపిస్తోంది.
- పచ్చి మిర్చి నూరు దాటేసింది.
- టమాట...నోట మాట రానివ్వడం లేదు.
- సబ్బులు...అబ్బో ధరలు.
- నూనెలు కాగుతున్నాయి.
- పప్పులు ఉడకనంటున్నాయి.
- ఆలు అటు వైపు చూడకంటున్నాయి.
- పిండి పిరమైంది...
- పసుపు బంగారమైంది.
- కాకరకాయలు కరకరలాడనంటున్నాయి.
- వంకాయ వగలు పోతోంది.
- అంత ధరలు పెట్టినా వాడిపోయి వుంటున్నాయి.
- కొంటే కొనండి లేకుంటే ఎండి సావండంటున్నాయి.



**హైదరాబాద్,నేటిధాత్రి:** సామాన్యుడు బతికెదెల్లా...ఎంత సేపు రాజకీయాలు..ఆదిపత్య పోకడలు..వ్యాపారాలు, సంపదలు ఇలా ప్రతి విషయాన్ని అటు నేతలు, ఇటు మీడియా మాట్లాతున్నాయే గాని పెరుగుతున్న ధరల గురించి ఎవరూ మాట్లాడం లేదు. ప్రతి ఏడు తప్పకుండా కొన్ని నెలల పాటు అయితే కూరగాయల ధరలు, లేకుంటే ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుంటాయి. కారణం ఎవరూ ఆలోచించరు. ప్రతి ఏటా ఈ సమస్య ఎందుకు ఉత్పన్నమౌతుందన్న దానిని గుర్తించరు. ఏఏ సమయయాల్లో ధరల్లో మార్పులు వస్తున్నాయో పసిగట్టరు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోరు. ముందు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించరు. గత దశాబ్ధ కాలంగా పెరుగుతున్న ధరల మీద మాట్లాడే తీరిక ఎవరికీ లేకుండాపోయింది. పెరుగుతున్న ధరలకు అలవాటు పడిపోవడం తప్ప, ప్రశ్నించేవారు లేకుండా పోతున్నారు. పాలకులు ఎవరైనా సరే వాటిని పట్టించుకోవడం మానేశారు. చాలా వస్తువుల విషయాల్లో విపరీతమైన పెరుగుదల కనిపిస్తోంది. ఓ వైపులకు పాలకులు వేసే జిఎస్టీకి ధరలు ఎలా పెరుగుతంటే వాటి విలువ అలా పెరుగుతూ ప్రభుత్వాలకు ఆదాయాలు సమకూర్చుతున్నాయి. దాంతో ధరలను అదుపుల చేయాలన్న ఆలోచన పాలకులు రావడం లేదు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నంటున్నారన్న సోయి వారిలో కనిపించడం లేదు. ప్రజలు కూడా తమకు ఇబ్బందిగా వుందన్న విషయాన్ని చెప్పడానికి కూడా మొహమాటపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కాంగ్రెస్‌కు నోరులేదు. వారి మాట ప్రజలు వినడం లేదు. వారి వెంట నడిచేందుకు సిద్దంగా లేరు. ప్రజలను చైతన్యం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్‌లో లేదు. ఎందుకంటే యూపిఏ2 కాలంలో ఇవే నిత్యావసర వస్తువుల ధరలే కాంగ్రెస్ పతనానికి కారణమయ్యాయి. కాని ఈ పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ నిత్యావసర వస్తువుల పెరుగుదల మీద మాట్లాడడం లేదు. సామాన్యుల ఇబ్బందుల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. దేశం కోసం, ధర్మం కోసం మేమున్నామంటూ ఎలాంటి సమస్యలెదురైనా ఒకటే నినాదం. విదానం అంటూ ముందుకు వెళ్లడం ప్రజలను ఆ మూడ్‌లోకి తీసుకెళ్లడంతో బిజేపి నిరసనలు తప్పించుకుంటోంది. అందుకు బిజేపి నాయకులను సిద్దంచేసి, పెట్రో ధరలు పెరిగినా అవి దేశం, కోసం ధర్మం కోసం అనేంతగా మాట్లాడేలా తర్ఫీదు ఇచ్చారు. వాళ్లు ఎంత సేపు అదే మాట మాట్లాడుతుంటారు.



## ఇంట్లో ఈగల మోత, బైట పల్లకీల మోత అన్నట్లు బిజేపి నాయకులకు, కార్యకర్తలకు ఇబ్బందులు ఎదురుకావడం లేదా?

అంటే అవుతున్నాయి. కేవలం రాజకీయాల కోసం వారు ఆకలిని ఆపుకుంటున్నారు. కడుపు మంటను రాజకీయం కోసం చల్లార్చుకుంటున్నారు. పార్టీ జెండా జపం



చేస్తున్నారు. కుటుంబాలను పస్తులుంచుతున్నారు. అయినా బిజేపి నాయకులు ధరలు తగ్గించాలని సొంత పార్టీని కోరరు. సూచనలు అసలే చేయరు. మోడీ చెప్పిందే వింటారు. ప్రధాని మోడీ చేస్తున్నదానికి జేజేలు కొడుతుంటారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రాబల్యం కోసం పాకులాడడంతప్ప, పదేళ్లలో చేసిన ఉద్యమాలు లేవు. ఇటీవల రాజ్యాంగం చేతుల్లో పట్టుకొని రాజకీయం చేయడం తప్ప, పతనమౌతున్న ప్రజల జీవితాలను గురించి పట్టించుకోవడం లేదు. ప్రశ్నించడం లేదు. ప్రజల తరుపును ఉద్యమాలు చేయడం లేదు. ధరలపై యుద్దం చేయడం లేదు. సామాన్యుడు కడుపు మార్చుకుంటున్న సంగతిని చెప్పలేరు. దాంతో ధరల మోతలో సామాన్యుడు నలిగిపోతున్నారు. చాలీ చాలని సంపాదనలతో సామాన్యుడు బతకలేకపోతున్నాడు. పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. ధరలకు రెక్కలొచ్చాయి. ఇలా ధరలు పెరుగుతుంటే పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించే తీరిక ప్రతిపక్షాలకు లేదు. సామాన్యుడికి అసలే లేదు. ఎందుకంటే ఏ పూట పని చేయకపోయినా ఆ పూట పస్తులుండాల్సిన పరిస్దితులొచ్చాయి. ఈ రోజు సంపాదన ఆరోజుకే సరిపోవడంలేదు. ఇక మాకు కష్టాలున్నాయి బాబూ అని చెప్పుకునే పరిస్ధితి లేదు. మొన్నటి వరకు మార్కెట్‌లో ఉల్లి ధరలు కిలోకు రూ.25 వరకు వుండేవి. ఇప్పుడు కిలో ఉల్లి ధర విపరీతంగా పెరిగింది. కిలో తెచ్చినా తరుగు సగం పోతోంది. పైగా మార్కెట్‌కు సరిపోయేంత ఉల్లి రావడం లేదంటున్నారు. ఆ సంగతి వ్యాపార వర్గాలు చూసుకోవాలి. పాలకులు పర్యవేక్షించాలి. బ్లాక్ మార్కెట్ చేస్తే చరర్యలు తీసుకుంటామంటారు. చేతులు దులుపుకుంటారు. వర్షాలు బాగా పడినప్పుడు మురిగిపోయాయని అంటారు. ఎండలు బాగా కాసినప్పుడు నీరులేక పంటలు ఎండిపోయాయంటారు. కాని రైతు నుంచి తక్కువ ధరకు సేకరించే వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ,జనాలను ఇబ్బందులు పెడుతుంటారు. పండించిన రైతు బాగు పడడం లేదు. కొనుక్కునే వినియోగదారుడు సంతోషంగా లేదు. కృత్రిక కొరత సృష్టించి, ఇష్టమొచ్చిన ధరలకు వ్యాపారులు అమ్ముతున్నారు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు అనేకం వచ్చాయి. అయినా పాలకులు కళ్లు తెరవరు. కృత్రిమ కొరత సృష్టించేవారి మీద చర్యలు తీసుకోరు. ప్రభుత్వమే ప్రత్యేకంగా గతంలో కొన్ని సార్లు అమ్మకం కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ప్రభుత్వం మార్కెట్‌కు ఉల్లి సరఫరా చేసేది. ఇప్పుడు మళ్లీ ఉల్లి ధరలు సెంచరీకి చేరువయ్యే పరిస్ధితి కనిపిస్తోంది.

## ఉల్లి లేకుండా సహజంగా ఏ ఇంట్లో కూరలుండవు.

ఆ ఉల్లి ధరలను అదుపు చేస్తామని ఇప్పటి వరకు ఏవరూ ప్రకటించడం లేదు. ఇక టమాటా పరిస్ధితి అలాగే వుంది. అసలు టమాటాకొరత ఎందుకు వస్తుందన్నదానిపై ఎవరికీ క్లారిటీ వుండదు. ధర రావడం లేదని రైతులు టమాటాలు రోడ్డు మీద పారబోసిన సందర్భాలు అనేకం వున్నాయి. ఎప్పుడూ అటు రైతులు బగు పడింది లేదు. ఇటు వినియోగదారుడి తక్కువ ధరకు అందింది లేదు. నిజానికి దేశ వాలీ టమాటాల కాలం పోయింది. ఇప్పుడు నిలువ వుండే టమాటాల కాపు మొదలైంది. ఇది వ్యాపారులకు వరంగా మారింది. రైతులకు శాపంగా మారింది. ప్రజలకు మోయ లేని బారంగా తయారైంది. టమాట లేకుండా ఏ కూర వండుకునే పరిస్ధితి లేదు. పైగా పేదలు తక్కువ ధరలో కూర కావాలంటే, తక్కువ సమయంలో ఏదైనా కూర వండుకోవాలంటే టమాట వైపు చూస్తారు. ఆ టమాట కూడా సెంచరీకి చేరువైంది. ఇరవై రూపాయలకు కిలో అందుబాటులో వున్న టమాటా ఒక్కసారిగా సెంచరీకి చేరువౌతోంది. కాని ఏ ప్రభుత్వం దానిపై దృష్టిపెట్టడంలేదు. కిలో కంది పప్పు ధర రూ.180 దాకా చేరింది. కనీసం పప్పు కూడ తినలేని పరిస్దితులు వచ్చాయి. సరిగ్గా రెండేళ్ల క్రితం కిలో కందిపప్పు వందలోపే వుండేది. ఏడాది కాలంలో ఇంత రేటు పెరిగింది. ఇక వెల్లుల్లి ధర చెబితే ప్రజలు భయపడిపోతున్నారు. కిలో వెల్లుల్లి రూ.300 వరకు చేరింది. ఇంకా ఆపై కూడా అమ్ముతున్నారు. పచ్చి మర్చి కూడా వందకు చేరువైంది. ఇక ఎండు మర్చి ధర కిలో రూ.400 వరకు చేరింది. కారం పొడి ప్యాకెట్ 250గ్రామలు రూ.150 వరకు అమ్ముతున్నారు. పసుపు ప్యాకెట్ 50 గ్రాముల ధర రూ.64 వుంది. ఇలా ధరల గురించి రాస్తూ పోతే చాంతాడంత లిస్టు తయారౌతోంది. కరోనాకు ముందు ఏ సబ్బు ధర చూసుకున్నా రూ.30లోపే వుండేవి. కాని ఇప్పుడు ముప్పై రూపాయలల్లో సబ్బులు రావడం లేదు. సంతూర్ లాంటి సబ్బులు రెండు కొంటే ఒక పెన్ను ఫ్రీ అని అమ్ముతుండేవారు. ఇప్పుడు అప్పుడు రెండు సబ్బుల ధరలు ఇప్పుడు ఒక్క సబ్బుకే సరిపోతోంది. ఇక కరోనా తర్వాత హ్యాండ్‌వాష్‌ల యుగం వచ్చింది. ఇక హ్యాండ్ వాష్‌ల ప్యాకెట్ల ధరలు రూ.300పైనే వుంటున్నాయి. ఇక టూత్ పేస్టులు కరోనాకు ముందు రూ.50 వుండేది. ఇప్పుడు అదే పేస్టు ధర రూ.150 పైగా వుంది. టూత్ పేస్టుల ధరలు ఇంతలా ఎందుకు పెరుగుతున్నాయంటే అడిగే వారు లేరు. అదుపు చేసేవారు పట్టించుకోరు. బియ్యం ధరలు ఎలా పెరగుతున్నాయో చూస్తూనే వున్నాం. వంట నూనెల ధరలో ఆ మధ్య ఆకాశాన్నంటాయి. వాటి మీద పెద్దఎత్తున జనం నుంచి నిరసనలు ఎదురయ్యాయి. దాంతో కేంద్రం కలుగుజేసుకున్నది. కాని మిగతా వాటిని గురించి వదిలేసినట్లున్నారు. అందుకే ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. యూపీయే 2లో సిలిండర్ ధర రూ.400 వుండేది. కాని ఇప్పుడు రూ.1200కు చేరింది. బిజేపి అధికారంలోకి వచ్చినప్పుడు సబ్బిడీ బ్యాంకులోవేస్తామన్నారు. తర్వాత దేశం కోసం, ధర్మం కోసమంటూ సబ్సిడీ వదులకోవాలని సూచించడం మొదలు పెట్టారు. ఆఖరుకు ఆ సబ్సిడీని ఎత్తేశారు. ఇలా పెట్రోల్ డీజిల్ ధరలు గతంలో ఎప్పుడో ఆరు నెలలో, ఏడాదికో రూపాయి పెరిగితే పెద్దఎత్తున ఉద్యమాలు చేసేవారు. ఒక రకంగాచెప్పాలంటే 2014కు ముందు సిలిండర్ ధరల పేరు చెప్పే బిజేపి అదికారంలోకి వచ్చింది. కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ లాంటి వారు సిలిండర్‌లతో అనేక సార్లు ఉద్యమాలు చేశారు. ఉల్లి దండలతో పోరాటాలు చేశారు. ఇప్పుడు ఆ ధరలను మర్చిపోయారు. ఇలా పెట్రోల్ డీజెల్ ధరల మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరుగుతున్నాయి. పల్లెల్లో కూరగాయలు పండడం లేదా? అంటే రైతులు పండిస్తున్నారు. కాని వాటిని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, సొమ్ముచేసుకుంటున్నారు. వీటిపై ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తప్ప సామాన్యుడు బతకలేడు.



# నేటిధాత్రి ®

నిష్పక్షపాతంగా నిర్భయంగా నిజాలు (tagline)

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

గురువారం 20-06-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 68 రూ॥ 6.00


## రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఇవాళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్స్‌లో రాహుల్ గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటం అతని వ్యక్తిత్వమని పేర్కొన్నారు. వెనుకబడిన వారికి అండగా ఉండాలనేది ఆయన దృక్పథమన్నారు. త్యాగం, వారసత్వం, పోరాటం ఆయన తత్వమని రాహుల్ అన్నారు. ఆయన తెలివైనవాడని.. భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## 21న తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాతో పాటు పలు అంశాలపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.



## రాహులే దేశ్ కీ నేతా

**ఖమ్మం,నేటిధాత్రి:**
రాహుల్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ ఉందని, త్వరలోనే అది తీరుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం

12 లో

## బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి



- వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి
- నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి
- బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఆగ్రహం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం

12 లో

## విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా

- వివరాలు ఉంటే ఇవ్వొచ్చు కదా
- విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి
- కేసీఆర్ తీరుపై భట్టి ఆగ్రహం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జ్యుడీషియల్ విచారణను మాజీ సీఎం కేసీఆర్ తప్పుపెట్టాల్సిన అవసరం ఏముందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అధికారిని

12 లో



## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- వరుస ఘటనలే ఇందుకు నిదర్శనం
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు
- ఇంటర్ పుస్తకాలు అందకపోవడం శోషణీయం
- కాలేజీలు తెరిచి 19 రోజులైనా శ్రద్ధ లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనేటందుకు వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గడిచిన వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్‌లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం

12 లో

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ



- హైదరాబాద్ సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు
- అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**ఖమ్మం,నేటిధాత్రి:**
గడిచిన పదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులను గత ప్రభుత్వం విపరీతంగా ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. గతంలో కేసిఆర్ జర్నలిస్టులతో హిప్నాటిజం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి మాత్రమే జర్నలిస్టులకు మేలు చేశారని చెప్పారు. మార్పు కావాలని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మనమే అన్ని సాధించుకుంటామన్నారు. యుద్ధ ప్రాతిపదికన జర్నలిస్టులకు భూములు స్వాధీనం చేస్తామని

12 లో

## బడ్జెట్ సమావేశం నిర్వహించే అర్హత మేయర్ కు లేదు?

-వరంగల్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు



- మేయర్ పై అవిశ్వాస తీర్మానం?
- కాంగ్రెస్ పార్టీలో చేరిన కానీ, మేయర్ కుర్చీ దక్కకుండా పోతుందా?
- అధిష్టానం నుండి దక్కని అభయ హస్తం, ఏకమవుతున్న అన్ని పార్టీల కార్పొరేటర్లు?
- సొంత పార్టీ కార్పొరేటర్ల నుండి సైతం వ్యతిరేకత?

**నేటిధాత్రి, వరంగల్ :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి, ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అయితే మేయర్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి కొండా వర్గంకు మేయర్ పదవి కోసం గత కొన్ని రోజులుగా ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. గుండు సుధారాణి సామాజికవర్గం నకు చెందిన 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ మేయర్ పదవి ఆశిస్తూ, మొదటి నుండి కొండా

6 లో

## ఖాకీ కామాంధుడికి కఠిన శిక్ష





### కాళేశ్వరం ఎస్ఐ భవానీసేన్ అరెస్ట్..ఉద్యోగం తొలగింపు

- స్టేషన్లోని ఓ మహిళా కానిస్టేబుల్ పై వరుసగా అత్యాచారం
- పోలీస్ స్టేషన్లలో మహిళ కానిస్టేబుళ్లకే రక్షణ లేదు
- ఎవరికైనా చెబితే చంపేస్తానని తుపాకీతో బెదిరింపులు చేసిన ఎస్ఐ
- నోరు తెరిస్తే.. బూతు పురాణం, డబల్ మీనింగ్ డైలాగులు
- చికెన్ కోసం చిల్లర బుద్ధి, పనిచేసిన ప్రతీచోట రాసలీలలు
- "మంత్రి శ్రీధర్ బాబు" అండ ఉందంటూ గొప్పలు చెప్పుకున్న ఎస్ఐ!?
- ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన మహిళ కానిస్టేబుల్
- స్పందించిన అధికారులు విచారణ జరిపి 449, 376(2), 324, 506ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎస్ఐ ని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఎఫ్ఐఆర్ నంబర్ 42/2024 లో కనిపించని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు?
- కొందరు ఖాకీ కామందుల వల్ల డిపార్ట్మెంట్ కే చెడ్డ పేరు వస్తుంది
- ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు మహిళ పోలీసులు
- కాటారం సబ్ డివిజన్లోని కాళేశ్వరం ఎస్ఐ కి అండగా మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారా లేదా?

**భూపాలపల్లి,నేటిధాత్రి:**
కాళేశ్వరంలో ఓ కీచక ఎస్సై లైంగిక వేధింపుల ఆరోపణ వెలుగులోకి వచ్చాయి. కాటారం సబ్ డివిజన్లోని ఓ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ.. మహిళా కానిస్టేబుల్ ను లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదు చేసింది. ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఎస్సై సర్వీస్ రివాల్వర్ డీఎస్పీ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్ఐ భవానీసేన్‌పై తెలంగాణ సర్కార్ చర్యలు తీసుకుంది. భవానీసేన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.మహిళా కానిస్టేబుల్ ను లైంగికంగా వేధించినట్లు నిర్ధారణ కావడంతో సర్కార్ యాక్షన్ తీసుకుంది. కాళేశ్వరం భవానీ సేన్ సర్వీస్ రివాల్వర్ ఎక్కుపెట్టి తనపై లైంగిక దాడి చేశారని ఆరోపిస్తూ అదే ఠాణాలో పనిచేస్తున్న మహిళా కనిస్టేబుల్ 18న రాత్రి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేకి ఫిర్యాదు చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు నిన్న అర్ధరాత్రి ఎస్సై భవానీ సేన్ ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి భూపలపల్లి జిల్లా ఠాణాకు తరలించి పూర్తి స్థాయిలో విచారణ చేశారు. అతని దగ్గరి నుంచి సర్వీస్ రివాల్వర్ ను స్వాధీనం చేసుకుని డిస్మిస్ చేశారు. 311 ఆర్టికల్ ప్రకారం సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈయనపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ లైంగిక వేధింపులకు పాల్పడుతు న్నారని ఓ మహిళా సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఓ మహిళా కానిస్టేబుల్ పై వరుసగా అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులు అందాయి. ఎవరికైనా ఈ విషయం చెప్తే గన్ తో కాల్చి చంపేస్తానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలు అధికారులకు ఫిర్యాదు చేసింది. ఇటీవల జిల్లా ఎస్పీని కలిసి మహిళా కానిస్టేబుల్ తన గోడును వెళ్లబోసుకుంది. దీంతో దీనిపై విచారణ జరపాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లను వేధించినట్లు నిర్ధారించినట్టుగా తెలిసింది.

### నేను మంత్రి మనిషిని

ఎస్ఐ నోట తరచూ వినిపించే పదం నేను మంత్రి మనిషిని.. నాకేం కాదు. ఇది చెప్పుకుంటూ పై అధికారులను మొదలుకొని కింది సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతగాని బెదిరింపులు భరించలేక ఆ స్టేషన్లో పనిచేస్తున్న ఓ ఏఎస్సై, ఓ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ బదిలీ చేసుకుని వెళ్లినట్లు సమాచారం. చోటామోటా నాయకులు స్టేషన్కు వస్తే చాలు... అందరికి వినిపించేలా 'బాబన్న బాగుండా... నాకు ఇంతకుముందే ఫోన్ చేసిండు అంటూ తనకు తానే డప్పు కొట్టుకోవడం కనిపిస్తుంటుంది. ఆ జిల్లాకు చెందిన ఓ మంత్రి పేరుతో పోలీస్ అధికారులను, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తున్న రాసలీలల ఘనుడి విషయం ఉన్నతాధికారులకు తెలిసినా చర్యలు తీసుకోకపోవడంతో... తన కామవాంఛలను పనిచేసిన ప్రతీచోట మహిళా సిబ్బందిపై తీర్చుకుంటూ పోతున్నాడు. ఇలాంటి ఖాకీచకులపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోకుంటే మహిళలు పోలీస్ శాఖకు రావాలంటేనే భయపడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో దృష్టి పెడితే ఇలాంటి ఘనుల బాగోతం వెలుగు చూసే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### పోలీసులు అంటే ఒక నమ్మకం

ప్రజల మాన, ప్రాణాలు కాపాడే వారని భరోసా, కానీ ఈ సబ్ ఇన్స్పెక్టర్ ను చూస్తే ఆ స్టేషన్ లోని వారికే ఒక చిరాకు.. స్త్రీ లోలుడు.. గతంలో పనిచేసిన చోటా ఇదే పని.. కన్నేసిన ఆడవారిని అనుభవించే దాకా వదలడు. అందుకు ఎంత దూరమైనా వెళ్తాడు. తన సర్వీస్ రివాల్వర్తో బెదిరించి మరీ తన కామవాంఛ తీర్చుకుంటాడు. అలాంటి ఘటనే ఇది. సొంత స్టేషన్లోని మహిళా కానిస్టేబుల్ పై అఘాయిత్యానికి పాల్పడినాడు. ఆమె ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇంట్లో వాళ్ల సపోర్ట్ తో పోలీసు ఉన్నతాధికారులకు పిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసు అధికారులు విచారణ జరిపి సదరు ఎస్ఐ మీద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ పోలీస్ కామాంధుడి అరాచకాలు ఆ సబ్ డివిజన్లో హాట్ టాపిక్ గా మారాయి. ఇలాంటి వారు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడో ఒక చోట కొందరు ఉంటున్నారు అలాంటి వారి పట్ల తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

Thuersday 20-6-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 68 Rs 6.00

# A Comparative study:

# NTR and KCR




Scan QR to hear and read this news in our Netidhatri

Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# Then Chandrababu Naidu New Harish Rao

- **1989: NTR said people committed mistake by defeating him**
- **2023: KCR said people defeated him with much more hopes**
- **1989-1999: Chandrababu protected TDP**
- **Now Harish is giving life to BRS**
- **After 1989 defeat NTR didn't come out**
- **He never attend Assembly**
- **'I can't bear the humiliation in Assembly', NTR**
- **Then Chandrababu stood against ruling part in Assembly as deputy leader**
- **Chancrababu as General Secretary protected the party**
- **Now Harish Rao has been struggling to put BRS in track**
- **Now KCR also not willing to come out**
- **He didn't meet the people while he was in power**
- **Then Chandrababu was main reason to bring TDP into power**
- **Now Harish Rao only capable enough to put BRS in track**

HYDERBAD,NETIDHATHRI:

NTR and KCR resemble some characteristics in politics. Cine idol NTR entered into politics and created a record, rewriting the history of Andhra Pradesh. After coming to power within short period he faced up and downs. Even though re-elected in 1985 unexpectedly he distanced away from people. But he didn't lose his interest on films. So he produced a film 'Brahmarshi Viswamitra'. He greatly neglected administration totally indulging in film shooting. At that time egotism left him over confidence that people are in favour him, because of the implementation of welfare schemes. This attitude not liked by people and in 1989 elections NTR faced defeat that he never expected. Reacting to this downfall, NTR said that peoples have committed mistake by defeating his party in the elections. KCR political rise story also exactly resembles the NTR political life. As leader of separate state movement people kept KCR in their hearts. With the implementation of welfare schemes they made TRS party to come into power. They gave power to KCR for two times. Unfortunately in confined himself to Pragathi Bhavan and greatly neglected the people. This caused to create dissatisfaction among people against him and in 2023 Assembly elections they bring down from power by voting against BRS party. The shock given by the people didn't bring any change in the attitude of KCR. He never gave any statement that he will come into the people. Like that six months period gone but there was no change in the attitude of KCR regarding to Telangana. During Parliament elections he travelled on bus tour for twenty days. He made statements that people defeated him with their greediness. His statements reflected the meaning that he is not respecting the mandatory of the people. During 1989 NTR attended Assembly in less frequent and faced severe criticism from the ruling party. They began to aggravate NTR with their comments. With this NTR stopped attending Assembly sessions. At that time Chandrabau totally looked after the party affairs as well as resisted the criticisms by the ruling party leaders. Chandrababu toured around the united Andhra Pradesh and tried to strengthen the party. At the time of elections NTR led the 'liquor ban agitation' started by 'Eenadu' daily and toured around the state. Then Chandrababu used to prepare the programmes and monitored entire party operations with relentless manner. Now this same situation is being appeared in BRS party. Even during Telangana movement, Harish Rao only the leader who took all the responsibilities regarding to running the agitation. During party rule he faced some up and downs in the party but he adjusted himself as per the situation. Now the time came for Harish to put his efforts to keep the party in right track. Anybody may accept or not accept KCR never comes out in the coming five years. Then total responsibility to build the party lies on Harish Rao. Any leader, how much he may be charismatic, when he distanced away from people than automatically defeat knocks the door. Even now KCR must know the fact that remaining in people only the way for him to get into power. Win or defeat is not important how much time a leader used to spend among the people is the key point. KCR knows well this fact but unfortunately egotism prevents him from going into the masses.

## Negative opinion caused for his downfall

During his tenure KCR always had shown interest on adoration words of leaders he felt trusted. He didn't find the fact that such people number is very less. This attitude of KCR totally drowned the party which now reached to ground level. Once upon a time KCR used to spent his more time with the masses. Then why he distanced away from the people? Answer for this question is Santosh! Not only entire Telangana, relatives of KCR, BRS leaders and officials shows their fingers towards Santosh. Even now the reason behind for KCR not coming out is Santosh! Here one thing we have to think in deep. Telangana people thought that 'we don't need of KCR who totally rely on Santosh'. Not only now, KCR never wants to mingle with people. He wants that whatever directions given by him shall be implemented. If we observe the Telangana movement, KCR never came out except at the time of elections. In recent Chief Minister Revanth Reddy also revealed this fact. In the eye of KCR elections are nothing but gambling. He wants elections to be held in always. Immediately after elections he automatically distance away from the people. Really speaking this attitude of KCR continued since decades but people in those days wanted his leadership but now entire situation turned in reverse.

## New generation entered

When compared to previous time entire necessities of the state totally changed. Two decades back Telangana badly in the need of water facility that required for the sustenance of farmers. Always talked about the farmers KCR encouraged real estate after coming into power. With this farmers began to sell their fertile lands looking at the sky rocketing prices of lands. The amount temporarily gained by them by selling their lands made farmers to felt very happy. Now a farmer is facing lot of trouble to purchase one acre of land. Really speaking land belongs to everybody. That shall be available to all people. When land prices raises common man could not sustain. Only depending on farming he can't survive. After coming into power KCR confined himself to either Pragathi Bhavan or farm house. With this distance increased between KCR and people. The relation of 'agitation' remains cut off and people gave chance to Congress. Immediately after Congress coming to power, KCR began to criticise that the life of Telangana fell in danger. People very much understood the hypocrisy of KCR. They didn't give single seat to BRS in Parliament elections. What is the use of now saying that if his party won ten seats he will be able to play key politics at Centre? Now it is needed to understand some points about Chandrababu.

## Chandrababu has leadership qualities

Win or defeat in either case Chandrabau remained with people. He never confined to his house. Since 1995 he used to spend his lot of time with the people of the state. When he faced defeat in 2004 he never sit idle in his house. He always tried to move into the masses. Even in 2009 when he again faced defeat, he didn't devoid of enthusiasm. He didn't relinquish the politics. He never criticised the people. He started his padayatra. After the division of united Andhra Pradesh he became the Chief Minister. Then he totally concentrated on the development of Amaravathi, inviting investments, Polavaram project like issues. He treated every Monday as 'Polavaram Day'. On that he used to visit Polavaram or conducted review meetings. Such dedicated leader is required for the development of the state. When Chandrababu remain in public, KCR ridiculed it as publicity stunt. Now What KCR could say on his defeat. Chandrababu never maintained coterie. He never hesitated to keep Harikrishna in distance. Chandrababu also kept Daggupati Venkateswar Rao in distance. When come to KCR, his behaviour is totally different. He always tried to keep his family members along with him and never heed the aspirations of the people. That is the main difference between these two leaders. With his right behaviour Chandrababu created history even at this old age. Chandrababu never rely on any other person. He only relies on himself and tried to protect the party. He developed strong party machinery that can stood support for the party. This is the main reason behind the victory of TDP.

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



Thuersday 20-6-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 68 Rs 6.00





# Vultures Are Better Than These people

Chadalavada SrinivasRao

## •Finally Chadalavada who helped also subjected to embracement

## •The bank that gave loan now in fell in trouble

Scan QR to hear and read this news in our Netidhatri



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- •Thieves have been escaping
- •If you are righteous why are you hiding?
- •If not committed mistakes then prove it
- •if you are not exploited the cine workers, say it directly
- •Crores of rupees swallowed showing wrong accounts
- •Injustice caused to real workers
- •Transgressing the rules plots planned.
- •Exposed like working in favour of workers
- •Finally workers faced severe loss
- •For your luxuries utilised the 'hard work' of workers
- •Do you want to live on the 'sweat' of the workers?
- •Escaping is not right way
- •Punishment awaits for those committed mistakes
- •With Telling ethics and digging pits one can't become gentleman
- •Such people are not eligible to say about their helping nature
- •Workers amounts already embezzled
- •Still they are in hunger for funds

HYDERBAD,NETIDHATHRI:

Number of enthusiastic people mostly younger generation used to reach Hyderabad in order to make their dreams real. They want to exhibit their artistic talent to get settle in film industry. Unfortunately such innocent people don't know the real face of this film industry. They are in belief that what showing in films is real and will get chances depending on their talent without facing any hurdles. With such opinion once upon a time the youth who have artistic talent used to visit Madras in search of their luck but now such arrivals shifted to Hyderabad. Without knowing that, film industry is an illusionary world and relies on cine actors and making themselves their lives to spoil. Unfortunately such innocent people think that present cine generation is very much genuine one. Such innocence causes them to fell in the trap of some cheaters and lose of their entire money whatever they have. Such cheaters always appear like gentlemen and used to squeeze the blood of workers. Cine field requires work force in different departments in the industry. So large number of workers is now eking their lives depending on this film industry. Some people want to appear on screen even for once in their life time and to fulfil their ambitions they continue to roam around the cine elders who are working in some key positions. Some people want to work in any department, relating to 24 crafts. They satisfy with the opportunity they got and continue to grow in their profession. Some among them will get opportunities occasionally but not in regular. Such people treat those opportunities as god's gift and continue to work in dedicated manner. The labour of such people always been exploited by some personalities. Such exploiters always shine and appear like gentlemen. Those exploited remain like lustreless in continue to struggle their lives. Such workers who are looking for plots still continue in hope of fulfilling their dream of own house. Unfortunately the people those who are not related to cine industry are now have their plots in Chitrapuri Colony. How this has happen nobody knows! Here lies the illusionary world which mesmerises everybody that filled with gentlemen like people. They always used to say ethics in sweet voices and in practical they continue to live totally different to that of their sayings outside. This trend is continuing since two decades. Nobody bothers them and willing to keep any eye on such people. If anybody raises his voice against what has happening, nobody will give any value to them. Nobody come forward to stand in support of such people. Ruling party leaders always reluctant to see what has been happening in this colony. The problems never reach to those real cine elders. Those who are disguising themselves as gentlemen are indulging such corrupt practices. So nobody has dared enough to question them. In these circumstances the plight of workers remain continue without getting any solution.

## When shifted no problems raised

When cine industry shifted from Madras cine heroes, high technicians never felt any difficulty. Being their earnings are higher, they remain enjoyed all types of comforts. An average cine worker remains in problems. Looking at the plight of cine workers then actor Prabhakar Reddy thought that with providing housing facilities to the workers, cine field will get settled here. Then he met the state political leaders and started his efforts for allocating land from government side. With his initiation then Government coalesce with Prabhakar Reddy and allocated 63 acres of land for this purpose. Then cine workers cooperative society formed. There was a rule that this society shall contain 4800 members. Like that Chitrapuri made its beginning. Then some environment supporters went to court challenging the decision of the government. This case had run in court for ten years and finally verdict came in favour of workers. Unfortunately in the later period this Chitrapuri society filled by some fraudulent people who made this as their ATM. Since then they began to accumulate wealth in the name of Chitrapuri and finally transformed it like 'lean cow'. Now if any cine worker wants to purchase land it become highly impossible for him because of prevailing exorbitant rates. Those who fought in favour of workers lost their place here. Everybody knows well, who is the main cause for this precarious situation for cine workers. But everybody reluctant to raise their voice against this injustice caused to workers. Fortunately in recent period Government kept its eye on this land and judiciary system also turned in favour of workers. With this law activated and filed cases against 21 persons who has key role in fraudulent activities in the name of society. Out of these people only Society Chairman being arrested by the police and remaining persons still yet to face arrest. All these people are moving in open and police are not going forward to arrest them because all of them are influential people. Here one question arises. Is it enough by simply arresting one person? What about the remaining people who use to continue their grandeur life. They are not only deceived the workers but also the government. They have cheated the bank and even deluded ex. MLA and producer Chadalavada Srinivasarao who came forward to help the workers.

## SBI came forward to give Rs.100crore as loan

When workers were unable to purchase the land, SBI came forward to sanction Rs.100crore as loan for them. In this process it gave Rs.50crore as loan in its first instalment. Unfortunately Chitrapuri Society used this money for their enjoyment. With this Bank stopped its second instalment loan. At the same time society collected lakhs of rupees from the workers. For any construction 10% amount is being collected. This is usual practice. But society collected 25% amount from the workers. Unfortunately society allocated plots against the rules. As per these rules plots shall not exceed four thousand members. But society took 9000 above memberships. Amount also collected from such members also. Like that society accumulated lot of money and deceived the workers. At the same time it allocated plots to those people who are not concern to film industry.

Ex. MLA and producer came forward to help the workers. In the name of houses to workers, society took crores of rupees from him as loan. How Chadalavada gave loans by keeping such lands in mortgage? Doesn't he know that loans can't be given in the name of such lands? Now he also made implicated in this issue. Now non boilable cases registered against Chitrapuri society members. They can't escape from the arrests. The curse of the workers never goes in vain!

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
20-06-2024 గురువారం

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



వనపర్తి, నేటిధాత్రి : వనపర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు రిసెమిల్ యజమా ని పోలిశెట్టి రాములు ఆకస్మికంగా మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రామ్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు గోనూరు యాదగిరిగుప్తా ఆ వో పా పట్టణ అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు కలకొండ శ్రీని వాసులు లగిశెట్టి వెంకటేష్ శ్రీధర్ గోకా రం రాజు బియ్యం భాస్కర్ సహాయనిధి వైస్ చైర్మన్ కొండూరు మంజులా పురుషోత్తం శ్రీబాలజీ వాకింగ్ టీము సభ్యులు పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## పుర కమిషనర్ మురళీకృష్ణ



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభయ హస్తం లోని ఆరు గ్యారంటీ పథకాలను లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకునేలా క్యాతనపల్లి మునిసిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, సేవా కేంద్రాన్ని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మురళీకృష్ణ మాట్లాడుతూ.... మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరూ అభయ హస్తం గ్యారంటీల అమలులో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందనివారు ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ బిల్లులతో మున్సిపాలిటీ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో సంప్రదించాలని కోరారు. ప్రజా పాలన సేవ కేంద్రం ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పుర ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



## ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా..

కారేపల్లి, నేటిధాత్రి : అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం కలెక్టర్ కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై ప్రకాష్ బజ్జూరి వెంకటరామిరెడ్డి రాష్ట్ర నాయకులు ఎం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అలాగే ఖరీఫ్ సీజన్లో నకిలీ విత్తనాలను అరికట్టాలని అందుకు బాధ్యులైన వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టాలని రైతులకు సరిపడినన్ని ఎరువులు విత్తనాలు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీలపై అందించాలని వ్యవసాయ రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని పంటల గిట్టుబాటు ధరను ముందే ప్రకటించాలని సి2 ప్లస్ 50 స్వామినాథ సిఫారసునామాలు చేయాలని పంటల గిట్టుబాటు ధర ఎం ఎస్ పి చట్టాన్ని అమలు చేయాలని ఫజల్ బీమా రైతు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అన్ని రకాల పంటలపై 500 రూపాయల బోనస్ ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వివిధ రకాల రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసి రైతాంగని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్కే కాసిం శీలం సుదర్శన్ కే శ్రీనివాస్ రెడ్డి మాతంగి రామస్వామి పోలే పొంగు నాగయ్య దొండేటి వెంకటయ్య ఎస్.కె కాసింఖాన్ పి ప్రసాద్ పి నాగయ్య బద్రు నాగరాజు చప్పిడి వెంకటేశ్వర్లు జానకిరామయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు



మహబూబాబాద్, నేటిధాత్రి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను బుధవారం వ్యవసాయశాఖ అధికారులతో కలిసి టౌన్ సీఐ దేవేందర్ తనిఖీలు చేశారు. షాపుల్లో ఉన్న వస్తువులను పరిశీలించి వాటిపై ఉన్న స్టాక్, ఎక్స్పైర్ డేట్ను స్కాన్ చేశారు. రైతులకు షాప్ యజమానులు నాణ్యమైన విత్తనాలు అందించాలని, ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నేత జననాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించిన నాయకుడు రాహుల్ గాంధీఅని అన్నారు.. ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు..

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నియోజకవర్గ నాయకులు తోలెం నాగేశ్వరావు ,కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు మండల నాయకులు బరపాటి వేంకన్న, అత్తే సారయ్య, పూజారి వెంకన్న, గొగ్గలి రావి, మెడి శ్రీను, గాంధర్ల రామనాధం నాయకులు కార్యకర్తలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే పాలసీ

➤జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, నేటిధాత్రి : ఖమ్మంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ.రాష్ట్ర తృతీయ మహసభలు వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

➤ఎస్సై దిలీప్ ➤జాబ్ మేళా ప్రచారంతో విశేష స్పందన



కొత్తగూడ, నేటిధాత్రి : పోలీసుల ఆధ్వర్యంలో 42 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు. పోలీసులకు మండల ప్రజలు అభినందనలు యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై దిలీప్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కైకేన్ ఆదేశాల అనుసారం బుధువారం ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో మెగా జాబు మేళకి ముందస్తుగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ మండల నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రతి ఒక్కరికి జాబ్ మేళా ను తెలిసేలా జాబ్ మేళా గురుంచి ప్రచారం చేసి ఈ ప్రచారంతో విశేష స్పందనతో కొత్తగూడ మండలం నుండి 42 మంది నిరుద్యోగ యువత పోలీసుల ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది .వీరికి పూర్తి రవాణా మరియు ఇతర సదుపాయాలను పోలీసులు ఉచితంగా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ..... మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలి. శ్రద్ధాసక్తులతో విద్యాభ్యాసం పూర్తి చేసి భవిష్యత్‌పై ఆలోచనతో ముందుకు సాగాలని యువత ఖాళీగా ఉండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభం అవుతుందన్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పోలీస్‌శాఖ మీ తోడుగా ఉంటుందని అన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకు మాత్రమే పరిమితం కాకుండా.. సమాజ సేవలోనూ ముందుంటారాని మండల ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీసులు భోజ్యానాయక్,గణపతి, ప్రశాంత్, కిషోర్, భరత్, ఈర్య నాయక్ భారీగా యువత పాల్గొన్నారు.

# నిరాడంబరంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను పార్టీ నేతలు కేక్ కట్ చేసి నిరాడంబరంగా నిర్వహించారు. అనంతరం నాయకులు రఘునాథరెడ్డి, అబ్దుల్ అజీజ్ లు మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబంలో జన్మించి, దేశ రక్షణ కోసం, ప్రజల కోసం తపిస్తూ ముందుకు సాగుతున్న రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, పలిగిరి కనకరాజు, బింగి శివకిరణ్, ఎర్రబెల్లి రాజేష్, అఫ్జల్ లాడెన్, గూడ సత్తయ్య, గండి కుమార్, యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జైపూర్, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ లో భారత ప్రధానిగా రాహుల్ గాంధీ పాలన సాగించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



చిట్యాల, నేటిధాత్రి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోబుదవారం రోజున కాంగ్రెస్అగ్రనేత ఎంపి.రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ అధ్యక్షతన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి రాహుల్ గాంధీ గొప్పతనాన్ని ఉద్దేశించి భారత్ జోడో యాత్ర, ప్రతిపక్ష నేతగా విజయం సాధించరని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దబ్బెట రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ చిలకల రాయ కొమురు కో ఆప్షన్ నెంబర్ రాజ్ మహమ్మద్ జిల్లా నాయకులు, మండల యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్



హుజురాబాద్, నేటిధాత్రి : జనహృదయనేత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలోకాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కేక్ కటింగ్ చేశారు.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పటాసులు కాల్చి సంబరాలుచేసుకున్నారు. హుజురాబాద్ చౌరస్తాలో 53 కేజీల భారీ కేక్‌ను వొడితల ప్రణవ్ కటింగ్ చేసి కాంగ్రెస్ నాయకులకు తినిపించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన మహిళలకు వొడి తల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్రెడ్ ,అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తున్న వసతులు, ఆస్పత్రి వైద్య సిబ్బంది వివరాలు తెలుసుకొని మరింత మెరుగుగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కొత్తగూడ, నేటిధాత్రి : ములుగు అసెంబ్లీ నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ ఎంపీ వారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ గా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ... దేశంలోని నలుమూల ప్రాంతాల నుండి గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను ఐక్యతతో ఏకం చేయటంలో రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ కంకణా బద్ధులై కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర పాదయాత్ర చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా స్థానాన్ని పొందారు ఒక రాజకీయ నేత ప్రజలతోని సాదాసీదగా ఎలాగుండాలి అనేదానిపై దేశంలో ప్రతి ఒక్క పౌరుడు చూపించే వ్యక్తి రాహుల్ గాంధీనే ఇలాంటి నేత కాంగ్రెస్ పార్టీలో అగ్ర నేతగా ఉండడం ప్రజల అదృష్టం రాహుల్ గాంధీ వారి సేవలను కొనియాడారు తధానంతరం భారీ కేక్ ని కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ రూఫ్ సింగ్, కాడబోయిన జంపయ్య వైఎస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం, హలవత్ సాలుకి సురేష్ ఎంపిటిసి, బొల్లు రమేష్ మండల నాయకులు, వెలుదండి వేణు టౌన్ ఉపాధ్యక్షులు, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి, వల్లెపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి, సిరిగిరి సురేష్ ఎస్సి సెల్ మండల నాయకులు మెకానిక్ కృష్ణ, కట్రోజు బిక్షపతి బీసీ సెల్ నాయకులు, సురేష్, చెన్నూరి మహేందర్, టెంట్ హౌస్ వెంకన్న, రాజం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు బంగ్లాపై నుండి పడిన మహిళ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



చందుర్తి, నేటిధాత్రి: చందుర్తి మండల కేంద్రనికి చెందిన పిట్టల మంజులకు ఆర్థిక సాయం చేసేందుకు హన్మకొండ నుండి చందుర్తి కి వచ్చి మంచి మనసు తో మానవత్వాన్ని చాటుకున్నారు హన్మకొండ వాసులు.... పూర్తి వివరాల్లోకి వెళితే చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజుల నెలరోజుల క్రితం ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి తీవ్ర గాయాలై రెండు కాళ్లు విరిగి మంచానికే పరిమితమైన విషయం తెలుసుకొని రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన మంజుల ఆర్థిక పరిస్థితి బాగలేక మెరుగైన వైద్యానికి డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న హనుమకొండ వాస్తవ్యులు నుగునూరి చంద్రమోహన్ వారి మిత్ర బృందం సహకారంతో బుధవారం మంజుల ను పరామర్శించి స్థానిక సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మంజుల కుటుంబానికి రెండు నెలలు సరిపడే నిత్యవసరా సరుకులు అలాగే నెలరోజులకు సరిపడే మాత్రలు, పండ్ల తో పాటు కొంచెం నగదును బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు... ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ రెండు జిల్లాల సరిహద్దులను దాటుక వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఎదుటి మనిషికి సహాయం చేయాలన్న గొప్ప ఆలోచన ఎంత గొప్పదో రుజువు చేశారు హన్మకొండ వాసులు... పిట్టల మంజులకు ఆర్థిక సాయం అందజేసిన నూగూరి చంద్రమోహన్, మామిండ్ల శ్రీధర్ రెడ్డి ఎస్.డి.పి.ఓ. కోదాడ కి వారి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ అజీమ్,స్థానిక ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్,దారం చంద్రం,పులి నారాయణ,ప్రవీణ్ రావు,మేడిశెట్టి మధు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తెగిన డిబిఎం 38 కాలువకు మరమ్మతులు చేయాలి



చిట్యాల, నేటిధాత్రి : చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ లు పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన అతీ భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు కుంటలు డిబిఎం 38 కాలువలు తెగి నీళ్ళు లేకుండా పోయి రైతులు వేసిన పంటలు పండక నానా ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు పండక పోవడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన రైతులు ప్రజలు కొనుగోలు చేయక సరియైన తిండి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అతి భారీ వర్షాలకు తెగిన చెరువులు కుంటలు కాలువలు కొన్ని ప్రాంతాల్లో మరమత్తులు పనులుచేపట్టారు.ఇప్పటికైన సంబంధించిన రాష్ట్ర జిల్లా మండలాల అధికారులు మిగతా ప్రాంతాలలో కూడా మరమత్తు పనులను వెంటనే చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ సంఘం జిల్లా కార్యదర్శి గుర్రపు రాజేందర్ అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
20-06-2024 గురువారం

# సెంట్రల్ జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా



**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ పోలీస్ కమీషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా 2007 సంవత్సరంలో గ్రూప్ 1 అధికారి హెూదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టి కాగజ్ నగర్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏసీపీగా పనిచేసి, అదనపు ఎస్పీగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి, ఎస్పీగా రైల్వే విభాగంలో పనిచేసారు.

# మంత్రి బండి సంజయ్‌కి స్వాగతం పలికిన డా. పెసరు విజయచెందర్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి :**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో,కరీనగర్ ప్రజల ఆశీస్సులతో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి కరీనగర్ కు వచ్చిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగ కలిసి స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారీ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి,ముత్యాల శ్రీనివాస్ గౌడ్,వరంగల్ జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్,జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కసగాని రాజ్ కుమార్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్య

- వివాహమైన మూడు నెలలకే......ముగిసిన నూరేళ్ల జీవితం.
- యువతి మృతితో మండల కేంద్రంలో అలముకున్న విషాద ఛాయలు.





**నల్లబెల్లి, నేటిధాత్రి:**
నిండు నూరేళ్లు జీవిస్తామని ఎన్నో ఆశలతో అత్తింటి ఇంటికి వెళ్లిన యువతికి అత్తింటి వారు వేదనకు గురై మానసికంగా కుంగి కట్టుకున్న వాడే కాల యముడుగా మారడంతో జీవితంపై విరక్తి చెంది పుట్టింటి ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది వివరాలకు వెళితే మండల కేంద్రానికి చెందిన వీర్ల రమేష్ రమ దంపతుల ఏకైక కుమార్తె రెడ్డి వైష్ణవి (25)ను ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన రెడ్డి పవన్ కుమార్ కు మార్చి 22న కట్నం కింద ఎకరం భూమి, 25 తులాల బంగారం, 20 లక్షల నగదుతో వివాహం జరిపించగా నెలరోజుల పాటు వైవాహిక జీవితం సక్రమంగా జరగగా గత రెండు నెలల నుండి అత్త మామ మరుదులు అదనపు కట్నం తీసుకురావాలని వేధించగా ఇవేమీ పుట్టింటి వారికి చెప్పకపోవడంతో తనలో తాను కుంగిపోతు ఉండేది తన భర్త మరో అమ్మాయితో సహజీవనం చేస్తున్న విషయం తెలుసుకొని ప్రశ్నించగా నేను తనతోనే జీవితం కొనసాగిస్తానని నీకు ఇష్టం లేకపోతే నీ పుట్టింటికి వెళ్ళిపోయి చావు అని ఎన్నోసార్లు బెదిరించగా ఏమి దిక్కు తోచని సమయంలో పుట్టినిల్లు గుర్తురాగా మంగళవారం సాయంత్రం నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకొని ఇంట్లో జరిగిన విషయంపై తల్లిదండ్రులకు తన మనసులో ఉన్న మాటను చెప్పుకొని బోరున విలపించింది అదే సమయంలో తన కూతురి బాధను అర్థం చేసుకున్న తల్లిదండ్రులు ఓదార్చారు కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయాన్ని గమనించిన వైష్ణవి ఒక గదిలోకి చేరుకొని చీరతో ఉరి వేసుకోగా అది గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన అంబులెన్స్ లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే యువతీ మృతి చెందిందని వైద్యులు పేర్కొన్నారు తన కూతురి మరణానికి కారకులైన భర్త పవన్ కుమార్, అత్త మామ శారద శంకర్, తమ్ముళ్లు యోధనకుమార్, శ్రీనివాస్ వార్లపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా మృతురాలి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఆత్మహత్యకు కారకులైన సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామారావు పేర్కొన్నారు.

### యువతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి..

అన్యం పుణ్యం ఎరగని యువతి మృతికి కారకులైన అత్తింటి వారిని కఠినంగా శిక్షించాలని పలు మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఎన్నో ఆశలతో వివాహం జరిగిన తర్వాత అత్తింటి వారి ఇంట్లో అడుగుపెట్టిన యువతని మానసికంగా వేదనకు గురి చేస్తూ అదనపు కట్నం తీసుకురావాలని వేధించడం వల్ల దానికి తోడు భర్త మరో యువతితో సహజీవనం చేయగా దానికి కుటుంబ సభ్యులు సైతం వత్తాసు పలకగా ఏమి దిక్కుతోచని స్థితిలో పుట్టింటికి వచ్చి ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
ఏఐసిసి అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు అలాంటి ప్రజా నాయకుడు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నామని అన్నారు కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇస్తారు శేఖర్ గౌడ్, వై నాల అశోక్, నాయకులు చరణ్ సింగ్, మాలోత్ మోహన్, జెట్టి రామ్మూర్తి, మామిండ్ల కొమురెల్లి, ఇంద్రారెడ్డి, సంపత్ రెడ్డి, బత్తిని మహేష్, కుసుంబా రఘు, బత్తిని మల్లయ్య, మేడిపల్లి రాజు గౌడ్, బౌసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ సుమన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన యూత్ నాయకులు



**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణంలో బుధవారం రోజున ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పరకాల పట్టణం లోనీ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ త్యాగాలు కుటుంబం లో పుట్టిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారతోడో యాత్ర చేసి పేద,మధ్య తరగతి ప్రజల కష్టాలను తెలుసుకొని వారి కోసం పోరాటం చేసిన నాయకుడు అనీ వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొమ్మటి కృష్ణకాంత్,జిల్లా నాయకులు అల్లం శ్రీరామ్ కుమార్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రాంప్రసాద్,పట్టణ కార్యదర్శి బాసని సుమన్,బొచ్చు అనిల్,బొచ్చు రాజు,సాయి కృష్ణ,రమేష్,ఆరిఫ్ పాషా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశం నిర్వహించే అర్హత మేయర్‌కు లేదు?

- వరంగల్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు
- మేయర్ పై అవిశ్వాస తీర్మానం?
- కాంగ్రెస్ పార్టీలో చేరిన కానీ, మేయర్ కుర్చీ దక్కకుండా పోతుందా?
- అధిష్టానం నుండి దక్కని అభయ హస్తం, ఏకమవుతున్న అన్ని పార్టీల కార్పొరేటర్లు?
- సొంత పార్టీ కార్పొరేటర్ల నుండి సైతం వ్యతిరేకత?



**నేటిధాత్రి, వరంగల్ :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి, ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అయితే మేయర్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి కొండా వర్గంకు మేయర్ పదవి కోసం గత కొన్ని రోజులుగా ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. గుండు సుధారాణి సామాజికవర్గం నకు చెందిన 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ మేయర్ పదవి ఆశిస్తూ, మొదటి నుండి కొండా దంపతుల మద్దతుతో ఇప్పటికే దాదాపు అందరూ కార్పొరేటర్లను కలిసి మద్దతు కూడ గట్టినట్లు సమాచారం. ఎలాగైనా తన పదవి కాపాడుకునేందుకు గుండు సుధారాణి తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గుండు సుధారాణికి బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ల నుండి వ్యతిరేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రేపు జరిగే బడ్జెట్ సమావేశాన్ని, నిర్వహించే అర్హత మేయర్ గుండు సుధారాణి కి లేదని, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు బిఆర్ఎస్ కార్పొరేటర్లు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించాలని తెలిపిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు. మేయర్ పైన అవిశ్వాస తీర్మానం పెడితే అన్ని పార్టీల కార్పొరేటర్లు అవిశ్వాసానికి మద్దతు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా

**వరంగల్, నేటిధాత్రి :** వరంగల్ పోలీస్ కమీషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా 2007 సంవత్సరంలో గ్రూప్ 1 అధికారి హెూదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టి కాగజ్ నగర్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏసీపీగా పనిచేసి, అదనపు ఎస్పీగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి, ఎస్పీగా రైల్వే విభాగంలో పనిచేసారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ 14వ వార్డులోని మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు,కొక్కిరాల తిరుపతిరావు,కొక్కిరాల స్వాతి మహమ్మద్ హమీనా మహమ్మద్ నబీ,అంజుమా,రబ్బాని,గౌస్,వాని, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం కూడలి వద్ద బుధవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూది పాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ నిన్నటి త్యాగాలకు వారసుడు రేపటి తరానికి మార్గదర్శకులు భారతదేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే ఏకైక వ్యక్తి.,యువతరానికి ఆదర్శం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం జరుపుకోవడం సంతోషకరం. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కూడలి వద్ద కేక్ కట్ చేసి,ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అసౌకర్యాలు కల్గకుండా చూడాలి

### అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావిణ్య



**హసన్ పర్తి / నేటిధాత్రి :**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అసౌకర్యాలు కల్గకుండా చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం హరిచంద్ర నాయక్ తండా, అర్వపల్లి, గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. రెండు గ్రామాలలో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదులు, బాత్ రూమ్ లు, త్రాగు నీటి సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలలో అసంపూర్తిగా ఉన్న బాత్ రూమ్ లు, నీటి వసతి నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి సీఈఓ విద్యాలత, డిఇఒ, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ ఏపీఎం ప్రభాకర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ అనురాధ, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, డిఈ, ఏఈ,గ్రామ సంఘాల అధ్యక్షులు తిరుపతమ్మ, జయంత, వివోఏ లు బిక్షపతి, వనిత, తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హసన్ పర్తి 66 డివిజన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో హసన్ పర్తి బస్టాండ్ ఆవరణలో ఏఐసీసీ ఉప అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర మొదలు పెట్టీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాద యాత్ర చేయడం అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిదని అన్నారు. జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం నుంచి మద్య భారతదేశం వరకు సున్నా నుంచి యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్ మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్ మేకల ఆనంద్ డివిజన్ యూత్ అధ్యక్షులు తాళ్ల మధు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్ సోషల్ మీడియా మండల్ కో ఆర్డినేటర్ బిగుల్లా సురేష్ శీలం పెద్దిరాజు ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పెద్దమ్మ రాము నరసింహులు మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి కనపర్తి రాజు బిసి సెల్ అధ్యక్షులు సంతోష్ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వెస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్



**వరంగల్, నేటిధాత్రి :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వెస్ట్ జోన్ డీసీపీ గా రాజమహేంద్ర నాయక్ 2010 గ్రూప్ 1 అధికారి హెూదా లో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కు రాజమహేంద్ర నాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిసిఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పని చేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వెళ్లారు.

# అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం



**నర్సంపేట, నేటిధాత్రి :**
నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్ లుగా తీర్చిదిద్దటానికి గాను అంగన్వాడీ టీచర్స్ కు శిక్షణ ఇవ్వటం జరుగుతున్నది. తెలంగాణా వ్యాప్తంగా శిక్షణ ఇవ్వటంలో భాగంగా బుదవారం నర్సంపేట ప్రాజెక్టులో సిడిపిఓ విద్య హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లను 9 బ్యాచ్ లుగా చేసి 3 రోజులు శిక్షణ ఇస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ కూడా అందజేస్తామని తెలిపారు.పూర్తి శిక్షణ పొందిన టీచర్స్ తో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఎలాంటి ఖర్చు లేకుండా అమ్మఒడిలాంటి అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి 5 సంవత్సరాల పిల్లలను చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ప్రియదర్శిని పూర్వ ప్రాథమిక వాచకం -1, పూర్వ ప్రాథమిక విద్యా కరదీపికలను అందజేశారు. సూపర్ వైజర్ పి. రూస్సీ, మంజుల శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ జయరాణి, మాధవి, 36 మంది అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# రికార్డ్‌లు సిద్ధంగా ఉంచాలి

### పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ





**పరకాల, నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి అధికా రులు ఉపాది హామీ పనులు మరియు రికార్డుల పరిశీలన చేయడానికి ముం దు పనులు మరియు వాటికి సంబం దిచిన రికార్డ్ లు సిద్ధంగా ఉంచాలని మండల పరిషత్ అబివృద్ధి అదికారి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల పరిదిలోని అందరు పంచాయతీ అదికారులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించి వచ్చే వారం యం.ఓ.ఆర్.డి టీం వస్తున్నందున అన్ని గ్రామాల్లో ఈజీయస్ ద్వారా చేపట్ట బడిన పనులకు సంబందించిన పని ప్రదేశం వద్ద నేం బోర్డ్ ఉండాలని అలాగే జాబ్ కార్డ్ అప్డేట్ చేయాలని ప్రతి పనికి వర్క్ ఫైల్ ఉండాలని గ్రామ పంచాయతీ లో 7 రిజిష్టర్లు అప్డేట్‌గా ఉంచాలని సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మస్టర్లు బ్లూఫాంస్ సిద్ధంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇందిర,టెక్నికల్ అస్టెంట్లు సుమలత,నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బాంజిపేటలో పెద్దమ్మకి మొక్కులు చెల్లింపు



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మండలంలోని బాంజిపేట గ్రామంలో గల ముదిరాజ్ కులస్తులు వారి కులదైవం పెద్దమ్మతల్లికి బుదవారం మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాకాలం మొదలు కావడంతో వారి పంటలు బాగా పండాలని కోరుతూ బోనాలు,గొర్రె పొట్టెల్లను సమర్పించారు. అనంతరం వారివారి కుటుంబాలతో వనభోజనాలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భూషబోయిన రమేష్,భూషబోయిన ప్రవీణ్,భూషబోయిన రాజు,సునీల్,కొమురయ్య,భీమగాని రాజమౌళి,నరసింహ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**గొల్లపల్లి, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత జన నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించిన యువ నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమ సంతోష్, చిర్రా గంగాధర్, రేవెల్ల సత్యనారాయణ గౌడ్, రాజారావు, దాసరి తిరుపతి గౌడ్, కొండ వెంకటేష్ గౌడ్, పురపాటి రాజు రెడ్డి, కస్తూరి హరి కిరణ్, రామ్మోహనరెడ్డి, దేవురకొండ శ్యామ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఓరగంటి తిరుపతి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, బీసీ సెల్ అధ్యక్షులు కాసా గంగాధర్, రేవెల్ల లింగయ్య, సుద్దాల శేఖర్, చెవుల మద్ది రమేష్, సతీష్ గౌడ్, మాజు లక్ష్మణ్ రావు, గోపి, మారం కుమార్, కంది వెంకటేష్, గంగాధర మధుసూదన్, గడప రవి, రామడుగు తిరుపతి, దూడ నరేష్ నాయకులు కార్యకర్తలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి
- నీట్ పరీక్ష, అవకతవకలపై కేంద్రం త్వరగా స్పందించకుంటే కేంద్ర మంత్రులను అడ్డుకుంటాం
- జమ్మికుంటలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి




**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన సమావేశం మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు సకాలంలో విడుదల చేయటంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడరని ప్రస్తుతం విద్యా సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళితే కళాశాల యాజమాన్యాలు రియంబర్స్మెంట్ రాలేదని ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు చెప్తున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో బడ్జెట్ కళాశాలలు సైతం కళాశాల భవన కిరాయిలు కట్టలేక, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉండి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడి ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫాంలు అమ్ము తున్న వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తు న్న విద్యాశాఖ అధికారులు ఫీజుల దోపిడీని అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యారని, ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నీట్ పరీక్షలలో అవకతవకలు, పేపర్ లీకేజి లు జరిగి దేశంలో 24లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారిన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రధాని మోడీ ఇప్పటికీ మాట్లాడకపోవడం సిగ్గుచేటని, బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే నీట్ లీకేజీలు జరిగాయని రాష్ట్రాల స్వయంప్రతిపత్తినీ దెబ్బ తీసే విధంగా నీట్ నిర్వహణ ఉందని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్పిన కేంద్రం పట్టించుకోవడం లేదని నీట్ పరీక్షను ఏ రాష్టం వారు వారే నిర్వహించకునేల కేంద్రం నిర్ణయం చేయాలని, నీట్ లీకేజి పై,అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించి, ఎన్టీఏ జనరల్ డైరెక్టర్ ను భర్తరఫు చేసి నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్,కిషన్ రెడ్డి గార్లు నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని లేనిపక్షంలో వారిని తెలంగాణ లో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.
ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాపు వెంకటేష్, జిల్లా కోశాధికారి ఆలువాల విష్ణు, నాయకులు అనిల్ కుమార్ , తౌకీర్, అనిల్ రెడ్డి, సాయి, వంశీ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2లో ఉన్న సాయిబాబా గుడి వద్ద గవర్నమెంట్ స్కూల్లోని విద్యార్థులకు బుక్స్, ఇతర సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 114 డివిజన్, 115 డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో పాటు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తో కలిసి మన ప్రధాని అభ్యర్థి ప్రియతమ నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఇరువురు రమ్య గ్రౌండ్ వద్ద కేక్ కట్ చేసి పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.... బిన్న త్వంలో ఏకత్వం మన భారత దేశమని దాని కాపాడడానికి రాహుల్ గాంధీ భార త జూడో యాత్ర కొన్ని వేల కిలోమీటర్లు చేపట్టారని వారన్నారు. భవిష్యత్తులో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ యేనని తెలిపారు.

# రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గూటం హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ గారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్. రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా వీణవంక మండల కేంద్రానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మనకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఒడిదల ప్రణవ్ బాబు గార్లు మాట్లాడుతూ స్పందన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరం. కాబోయే ప్రధానమంత్రి యువ నాయకులు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి. పార్లమెంట్ ఎన్నికల్లో రెండవ స్థానం నిలబెట్టిన వ్యక్తి, మన రాహుల్ గాంధీ గారు. భారత్ జోడో, న్యాయ జోడో యాత్రల పేరట కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వచ్చిందని దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని కట్టడి చేసిన ఘనత రాహుల్ గాంధీది ఇలాంటి నాయకుడు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, జిల్లా కార్యదర్శి గూటం హరి ప్రసాద్ రెడ్డి,, సీనియర్ %తీ%నాయకులు గంగాడి రాజీ రెడ్డి, మసాడి మాధవ రావు, చదువు జైపాల్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ లు గంగాడు తిరుపతిరెడ్డి, ఎక్కడి రఘుపాల్ రెడ్డి, పంజాల సతీష్, పార్లపల్లి రమేష్, కర్ర తిరుపతిరెడ్డి, నాయకులు ఈదునూరి పైడి కుమార్, మాదాసి సునీల్ ఉపేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, ప్రసాద్, శ్రీపాల్ రెడ్డి, చొక్కా రావు, సంపత్, మధుకర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మోహన్ రెడ్డి, రాజు, శీలం నరసింహారెడ్డి, జగన్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం నూతన కమిటీ నియామకము



**గొల్లపల్లి నేటిధాత్రి:**
గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లి గ్రామంలో యాదవ సంఘం సమావేశంలో సభ్యులందరి సమక్షంలో యాదవ సంఘం నూతన కమిటీ ని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యాదవ్ సంఘము గ్రామ శాఖ అధ్యక్షులు నక్క లచ్చయ్య, ఉపాధ్యక్షులు కాల్వ మల్లేష్, ప్రధాన కార్యదర్శి కాల్వ చిన్న రాజయ్య, క్యాసియర్ కాల్వ ఐలయ్య ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ. సంఘము బలోపేతం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జక్కుల మల్లయ్య, పంబాల మహేందర్, చిన్న గంగన్న, గాంచుల మల్లయ్య కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడియేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగిస్తూ నిర్ణయం

**నేటిధాత్రి, హైదరాబాద్ :**
రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వల మేరకు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్లు ఆయిన జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్నది. ఆ గడువు ఈ నెల జూన్ 30తో ముగిస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వులలో తెలిపారు.

# ముందస్తు ఫీజులు చెల్లిస్తేనే పై తరగతులకు అనుమతి

- ప్రైవేట్ పాఠశాలల ఇష్టాను రాజ్య దోపిడి
- ఆత్మ న్యూనతకు గురవుతున్న విద్యార్థులు
- పేద మధ్య తరగతి కుటుంబాలను వేధిస్తున్న అక్రమ ఫీజుల వసూలు



**మరిపెడ, నేటిధాత్రి :**
నూతన విద్యా సంవత్సరం మొదలైన నేపథ్యంలోపై తరగతి గదులకు వెళ్లి బోధన జరగటం పరిపాటి. అందుకు విరుద్ధంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు ఫీజులు చెల్లిస్తేనేపై తరగతులకు అనుమతిస్తున్నారు. దీంతో విద్యార్థులు సంబురంగాపై తరగతులకు వెళ్లాల్సిన చిన్నారులు గత తరగతి గదిలోనే కూర్చుని ఆత్మన్యూనతకు గురవుతున్నారు. విద్యా సంవత్సరం మొదలై పది రోజుల్లో నడుస్తున్న నేటికీ గత సంవత్సరపు విద్యార్థులకు పాత తరగతి గదుల్లోనే విద్య బోధన జరుగుతుంది. నేటి వరకు పై తరగతులకు వెళ్లాల్సిన విద్యార్థులకు బోధన నేటికీ ప్రారంభం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత విద్యాశాఖ అధికారుల నిర్లిప్తత పేద మధ్య తరగతి కుటుంబాల తల్లిదండ్రులకు తీవ్రమైన ఆర్థిక భారం కలగచేస్తుంది. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ ఆగస్టు పాఠశాలలో ముందస్తు అక్రమ ఫీజుల వసులతోపాటు ప్రైవేటుగా పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు విక్రయిస్తూ లక్షలాది రూపాయలు అర్జిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల దోపిడీతమ విద్యార్థులను ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు పాల్పడుతున్నారు. తమ విద్యార్థులను ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర తీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ. 60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారి తక్షణమే ప్రైవేట్ పాఠశాలల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని పరువురు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏ జిల్లాకు వచ్చిన డిగ్రీ కాలేజ్ అదే జిల్లాకు కేటాయించాలి




**ములుగు (టౌన్), నేటిధాత్రి :**
గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ కళాశాలలు మండలానికి ఒకటి చొప్పున పేద మధ్య తరగతి విద్యార్థులు చేరువగా కార్పొరేట్ విద్యని అందజేయాలని ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలో మందపల్లి స్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో కనీస భవనాలు లేవని, సిబ్బంది లేరని రకరకాల కారణాలతో ములుగు జిల్లా కి చెందిన గురుకులాన్ని మరో ప్రాంతం లో నడుపుతున్నారు.. ఒక్కోసారి ఒక జిల్లా కాలేజీ నీ మరో జిల్లాలో కూడా నడుపుతున్నారు. ఇలాంటప్పుడు ఒక విద్యాలయాలకు ఫలానా ప్రాంతం అనే పేరు ఎందుకు..గురుకుల స్థాపన యొక్క లక్ష్యం దెబ్బతింటుంది. ఈ విద్యాలయాల తరలింపు వెనుక గురుకుల అధికారుల సొంత ప్రయోజనాలూ మరియు కొందరి అవినీతి కూడా ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. ఏ ప్రాంతం స్కూల్ లేదా కాలేజీ ఆ ప్రాంతం లోనే నిర్వహించాలని కనీసం ములుగు లో ఏదోక ప్రాంతంలో ఉంచాలని ములుగు ప్రాంతం లో ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం అని తెలియజేస్తున్నాం..
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ, కోకిల బాలు, ఉగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వారాల

**భవిష్యత్ మనదేకష్టపడి పని చేయండి కేసీఆర్**



**రఘునాథపల్లి (జనగామ), నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం బీఆర్ఎస్ రాష్ట్ర అధినేతకేసీఆర్ ను బుధవారం ఆయన ఎర్రబెల్లి లో గల వ్యవసాయ క్షేత్రం రఘునాథ్ పల్లి మండలబీఆర్ఎస్ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ భవిష్యత్తు మనదే కష్టపడి పని చేయండి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రభుత్వం మారిన ఆ కష్టాలు మారడం లేదు

**కాటారం గ్రామపంచాయతీ కార్మికులు**



**కాటారం, నేటిధాత్రి:**
గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు జీతాల కోసం ఎదురుచూపులే తప్ప తీసుకున్న దారి కనిపించడం లేదని కాటారం గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది తెలిపారు. తమ వేతనాలు ప్రభుత్వం అందిస్తున్న ఆశతో తమ సేవలను నిర్వీర్యంగా కొనసాగిస్తున్నామని, కూలి పనైనా రోజుకు ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల పనిచేస్తే కూలి వస్తుందని కని తాము ముద్దొస్త మానం విధులు నిర్వహించిన వేతనాలు అందకపోవడంతో కుటుంబాల పరిస్థితి దారుణంగా ఉందని కాటారం గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన ఒక కష్టాలు మరణం లేదని వాపోయారు. ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో 353 జాతీయ రహదారిపై రెండు పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు, పుస్తకాల పేరుతో తల్లిదండ్రులను పీడిస్తున్నారు

- నిబంధనలు పాటించని మాంటిస్సోరి హై స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ



**కాటారం, నేటిధాత్రి:**
నిబంధనలు పాటించని మాంటిస్సోరి హై స్కూల్ పాఠశాలను గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి కనీసం మౌలిక వసతులు లేకుండా స్కూల్ నడుపుతున్నారని, వేల వేలు ఫీజులు దోపిడిని అరికట్టాలను డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు స్టడీ మెటీరియల్ అంటూ విద్యార్థులతో కొనిస్తూ తల్లిదండ్రులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్, నోటు పుస్తకాలు మొదలగునవి విక్రయించడం వల్ల బుక్ స్టాల్ లో కొనుగోలు తగ్గాయని, నిరుద్యోగంతో చదివిన చదువులకు ఉద్యోగాలు లేక ఉపాధి కోసం బుక్ స్టోర్స్‌ను ఏర్పాటు చేసుకున్న వారు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులకంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. మాంటిసోరి యజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆత్కూరి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు తరుణ్, సాగర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్**



**నేటిధాత్రి, చౌటుప్పల్:**
రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ధరణి పెండింగ్ దరఖాస్తులను సమీక్షిస్తూ ధరణి మోడ్యుల్ సంబంధించి పౌతి కేసులు ,కోర్టు కేసు ఇంటిమేషన్లు తదితర ధరణి దరఖాస్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి వి శేఖర్ రెడ్డి ,తహసిల్దార్ హరికృష్ణ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేపడుతాం

**రైతుల ఋణాలు మొత్తం మాపీ చేసి కొత్త ఋణాలు ఇవ్వాలి**




**ములుగు (టౌన్), నేటిధాత్రి :**
ములుగు : ములుగు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ములుగు మండల కమిటీ సమావేశం కొర్ర రాజు అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచాలని ఎలాంటి షరతులు విధించకుండా ములుగు జిల్లాలో ఎక్కువ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం ఉంది ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది రైతాంగానికి ఆకుపత్రాలు గాని పట్టాదారు పాసుపుస్తకాలు లేవు ఈ రైతాంగం అందరికీ రుణాలు మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని పంట సహాయము కూడా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఇంకా అనేక మంది రైతాంగానికి పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదని ఈ రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ నిధులు ఏమీ అందడం లేదని పట్టాదారు. పాసుపుస్తకాలు లేని రైతులను గుర్తించి అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సరైన సాగునీటి వసతులు లేక గోదావరి ప్రాంతమంతా ములుగు జిల్లాను ఆనుకొని ఉన్న గోదావరి జలాలు ములుగు జిల్లా వ్యవసాయ రంగానికి అందడం లేదని గోదావరి జలాలు ములుగు జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు పరచాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ,మండల కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, కలువల రవీందర్, గుంజ రమేష్, జన్ను దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ధాత్రి



# దంచికొడుతున్న ఎండలు..! మండుతున్న కూరగాయల ధరలు..!

ఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధాని ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో వడగాలులు వీస్తున్నాయి. అదే సమయంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వాటి ప్రభావం వంటిల్లుపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నది. ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా పండ్లు, కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గతవారం రోజుల్లో పలు కూరగాయల ధరలు డబుల్ అయ్యాయి. ఎండలకు పంటలు ఎండిపోతుండగా.. మార్కెట్‌కు తీసుకువచ్చిన కూరగాయలు సైతం పాడైపోతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. దీని ప్రభావంతో మార్కెట్‌లో ధరలు భారీగా పెరిగాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలోని అతిపెద్ద ఆజాద్‌పూర్ మార్కెట్‌లో కూరగాయల సరఫరా పడిపోయిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. హిమాచల్ చెందిన 25 కిలోల టమాటాను రూ.1000కి చేరింది. కర్ణాటకలో పొలాల నుంచి తీసుకువస్తున్న టమాటకు కిలోకు రూ.40 ధర పలుకుతున్నది. వారం కిందట క్యాప్సికం కిలో ధర రూ.50–రూ.60 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో ధర రూ.110 వరకు పలుకుతున్నది. గతంలో రూ.80 నుంచి రూ.100 పలికిన నిమ్మకాయలు ప్రస్తుతం కిలో రూ.160కి పెరిగాయి. బెల్లం కిలో రూ.150 నుంచి రూ.170కి చేరింది. ఇక యాపిల్, మామిడి, దానిమ్మ, బొప్పాయి, పుచ్చకాయ, సీజనల్ ఫ్రూట్, కొబ్బరిబోండాల ధరలు సైతం 25 నుంచి 30శాతం వరకు ధరలు పైకి చేరాయి. ఆకుకూరల ధరలు పెరగడంతో మార్కెట్‌లో బంగాళాదుంపలకు డిమాండ్ పెరిగింది. అయితే, సరఫరా మాత్రం అంతంతమాత్రంగానే ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. బంగాళాదుంపలు ప్రధానంగా యూపీ, బెంగాల్ నుంచి ఎక్కువగా సరఫరా అవుతుంది. శీతాకాలంలో ప్రతికూల వాతావరణంతో దిగుబడి తక్కువగా ఉన్నది. కోల్డ్ స్టోరేజీల నుంచి తీసుకువచ్చిన ఆలుగడ్డలు పాడైపోతున్నాయి. మండుతున్న ఎండలకు పొలాల్లో ఆకుకూరలు మండిపోతున్నాయి. సోరగాయలు, బెండకాయలు, టమాటా మొక్కలు మాడిపోతున్నాయని.. ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు పెట్టినా మొక్కలు బతకడం లేదని రైతులు వాపోతున్నారు. ఎండలు, వర్షాల లేమితో కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో జూన్‌లో టోకు ద్రవ్యోల్బణం మూడు శాతానికి పెరగవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# హజ్ యాత్రలో మృత్యుఘోష

## ఈ ఏడాది 550 మంది యాత్రికులు మృతి..!



దేస్క్, నేటిధాత్రి:
ముస్లింల పవిత్ర హజ్ యాత్ర ముగింపు దశకు చేరుకుంది. అయితే, ఈ సారి ఈ పవిత్ర యాత్ర మృత్యుఘోషగా మారింది. ప్రస్తుతం సౌదీ అరేబియాలో ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో ఉష్ణతాపానికి హజ్ యాత్రికులు అల్లాడిపోతున్నారు. ఎక్కడికక్కడ పిట్టల్లా రాలిపోతున్నారు. ఎండ వేడికి తాళలేక ఇప్పటి వరకూ 550 మంది హజ్ యాత్రికులు మరణించినట్లు అధికారిక వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరణించిన వారిలో ఈజిప్ట్, జోర్డాన్ దేశస్తులు అధికంగా ఉన్నట్లు తెలిపారు. సుమారు 323 మంది ఈజిప్టియన్లు కాగా, 60 మంది జోర్డానియన్లు మరణించినట్లు తెలిపారు. మంగళవారం వరకూ ఈ యాత్రలో చనిపోయిన వారి సంఖ్య 577కి చేరినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. తీవ్ర ఎండలు, ఉక్కపోత వాతావరణమే అందుకు కారణంగా తెలిపారు. మక్కాలో ప్రస్తుతం 50 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ సారి యాత్రలో దాదాపు 18.3 లక్షల మంది పాల్గొన్నారని, వారిలో 22 దేశాలకు చెందిన 16 లక్షల మంది ఉన్నట్లు సౌదీ హజ్ నిర్వాహకులు వెల్లడించారు. ఎండ తీవ్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఉపశమనం కలిగించడం లేదని అధికారులు పేర్కొన్నారు. మక్కాలోని అతిపెద్ద ఆసుపత్రుల్లో ఒకటైన అల్–ముయిసెమ్ ఆసుపత్రిలో మృతదేహాలను ఉంచినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆ మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కాగా, గతేడాది హజ్ యాత్రలో 240 మంది యాత్రికులు చనిపోయారు. వారాలో చాలా మంది ఇండోనేషియాకు చెందిన వారే ఉన్నట్లు సౌదీ మీడియా తెలిపింది.

# తమిళనాడులో కల్తీ మద్యం కలకలం



**తమిళనాడు, నేటిధాత్రి:** తమిళనాడు రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కలకలం సృష్టించింది. కళ్లకురిచి జిల్లాలో కల్తీ మద్యం తాగి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది ఆసుపత్రిపాలయ్యారు. అస్వస్థతకు గురైన వారు కళ్లకురిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ సారా విక్రయాలపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ

హైదరాబాద్, నేటిధాత్రి:
ఉద్యోగాల పేరుతో రైస్ వరల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిరుద్యోగులను మోసం చేసింది. మూడు నెలల క్రితం గచ్చిబౌలిలో ఈ కంపెనీ తమ బ్రాంచ్‌ను ప్రారంభించింది. దేశంలో ఐదు నగరాల్లో బ్రాంచీలు ఓపెన్ చేసినట్లు చూపి భారీగా డబ్బులు వసూలు చేసింది. ఉద్యోగుల నుంచి సెక్యూరిటీ డిపాజిట్లు సేకరించింది. ఒక్కో ఉద్యోగి నుంచి రూ. 50 వేలు వసూలు చేసింది. ఇప్పుడు కంపెనీ మూసేశామని ఉద్యోగులకు యాజమాన్యం చెప్పింది. సెక్యూరిటీ డిపాజిట్లు తీసుకుని మోసం చేశారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు




# ఇరాన్‌ను వణికించిన భూకంపం



ఇరాన్ లో భారీ భూకంపం సంభవించింది. ఈశాన్య నగరమైన కష్మార్ లో మంగళవారం మధ్యాహ్నం 1:24 గంటలకు భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 4.9గా నమోదైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి కనీసం నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. సుమారు 120 మందికి గాయాలైనట్లు రాష్ట్ర మీడియా నివేదించింది. భూమికి 10 కిలోమీటర్ల (ఆరు మైళ్లు) లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంపం ధాటికి భారీ భవనాలు నేలమట్టమయ్యాయి. పలు భవనాలు దెబ్బతిన్నట్లు కష్మార్ గవర్నర్ హజతుల్లా షరియత్‌మదారి ప్రకటించారు. రోడ్లు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇరాన్ వివిధ టెక్టోనిక్ ప్లేట్లలో ఉండగా, ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. గతేడాది ప్రారంభంలో కూడా టర్కీ సరిహద్దుకు సమీపంలో ఇరాన్ వాయువ్య పర్వత ప్రాంతంలో 5.9 తీవ్రతతో భూకంపం సంభవించి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. సుమారు 800 మందికి పైగా గాయపడ్డారు. అదేవిధంగా అత్యంత భయంకరమైన భూకంపం 2003లో ఇరాన్‌లో సంభవించింది. ఆగ్నేయ ఇరాన్‌లోని బామ్‌లో 6.6 తీవ్రతతో సంభవించగా, భూకంపం ధాటికి 31,000 మందికి పైగా మరణించారు.

# పుతిన్‌కు రెడ్‌కార్పెట్.. గ్రాండ్ వెల్కమ్ పలికిన కిమ్

ప్యోంగ్‌యాంగ్, నేటిధాత్రి:
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. ఇవాళ ఉత్తర కొరియా చేరుకున్నారు. రాజధాని ప్యోంగ్‌యాంగ్‌లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. నార్త్ కొరియా దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ .. పుతిన్‌ను సాదరంగా ఆహ్వానించారు. దాదాపు 9 గంటల పాటు పుతిన్ .. ఉత్తర కొరియాలో ఉండనున్నారు. ఆ ఇద్దరి నేతల మధ్య 90 నిమిషాల పాటు చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. గత సెప్టెంబర్‌లో రష్యాలో ఈ ఇద్దరూ కలుసుకున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాకు.. కీలకమైన ఆయుధాలను ఉత్తర కొరియా సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మిలిటరీ బంధాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలుస్తోంది. పుతిన్ రాక సందర్భంగా సెంట్రల్ స్క్వేర్‌ను కలర్‌ఫుల్‌గా డెకరేట్ చేశారు. కిమ్ సంగ్ స్క్వేర్ వద్ద రంగురంగుల బెలూన్లు ఎగురుతున్నాయి. భారీ ఎత్తున పరేడ్‌ను నిర్వహించనున్నారు. చిన్న పిల్లలు బెలూన్లు పట్టుకున్నారు. పరేడ్ జరిగే ప్రాంతంలో ఉన్న బిల్డింగ్‌లను రష్యా, నార్త్ కొరియా జెండాలతో అలంకరి ంచారు.



# రైల్వేలో భద్రతా విభాగ పోస్టులు

# 1.5 లక్షలు ఖాళీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
రైల్వే శాఖలో భద్రతా విభాగానికి మంజూరైన సుమారు 10 లక్షల ఉద్యోగాలలో 1.5 లక్షలకు పైగా భర్తీ చేయకుండా ఖాళీగా ఉన్నాయని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. చంద్రశేఖర్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద చేసిన దరఖాస్తుపై అధికారులు ఈ మేరకు సమాధానమిచ్చారు. మొత్తం మంజూరైన లోకో పైలట్ల పోస్టులు 70,093 కాగా, అందులో 14,429 ఖాళీగా ఉన్నాయని వివరించారు.



# క్రీడాధాత్రి



# గంభీర్ నియామక ప్రక్రియ షురూ!

ముంబై: భారత క్రికెట్ జట్టుకు హెడ్‌కోచ్ రేసులో ఉన్న గౌతం గంభీర్ ఆ దిశగా మరో అడుగు ముందుకేశాడు. మంగళవారం బీసీసీఐ ఆధ్వర్యంలోని క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ).. గంభీర్‌ను వీడియో కాల్ ద్వారా ఇంటర్వ్యూ చేసింది. దీనిపై బీసీసీఐ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'అవును. ఈరోజు సీఏసీతో గంభీర్ వీడియో కాల్‌లో తొలి రౌండ్ ఇంటర్వ్యూను పూర్తిచేశాడు. బుధవారం మరో రౌండ్ ఉంటుంది' అని వెల్లడించాడు. సీఏసీ చైర్మన్ అశోక్ మల్హోత్రా, సభ్యులు జతిన్ పరంజపె, సులక్షణ నాయక్ ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఐసీసీ టోర్నీలు ముందున్న నేపథ్యంలో రాబోయే మూడేండ్లలో తన ప్రణాళికలను గంభీర్.. సీఏసీకి వివరించినట్టు బీసీసీఐ వర్గాల సమాచారం. బుధవారం నాటి ఇంటర్వ్యూ ప్రక్రియ కూడా పూర్తయితే రాబోయే రెండు, మూడు రోజుల్లో గంభీర్‌ను హెడ్‌కోచ్‌గా నియమిస్తూ అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.



# కెప్టెన్సీ నుంచి తప్పుకున్న కేన్ విలియమ్‌సన్

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కేన్ విలియమ్‌సన్ తప్పుకున్నాడు. కివీస్ తరపున 91 వన్డేలు, 75 టీ20లకు నాయకత్వం వహించాడు. 2024-25 సీజన్‌కు సంబంధించి జాతీయ కాంట్రాక్టు నుంచి కూడా అతను వైదొలిగాడు. తాజాగా జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్ నుంచి గ్రూప్ స్టేజ్‌లోనే న్యూజిలాండ్ నిష్క్రమించిన విషయం తెలిసిందే. చివరి మూడు టీ20 వరల్డ్ కప్స్‌లో న్యూజిలాండ్ జట్టు సెమీస్ వరకు వెళ్లింది. 2021లో ఫైనల్స్ లోనూ ఆడింది. కివీస్ తరపున దాదాపు 350 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అతను.. మూడు ఫార్మాట్లలోనూ క్రికెట్‌ను కొనసాగించనున్నాడు. ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ కూడా జాతీయ కాంట్రాక్టు నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పాడు.

# ఫ్రాన్స్ బోణీ

డస్సెల్‌డార్ఫ్: ప్రతిష్టాత్మక యూరో కప్‌లో టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఫ్రాన్స్ బోణీ కొట్టింది. డస్సెల్‌డార్ఫ్ (జర్మనీ) వేదికగా జరిగిన మ్యాచ్‌లో 1-0తో ఆస్ట్రియాను ఓడించింది. ఫ్రాన్స్ తరపున 38వ నిమిషంలో మ్యాక్స్‌మిలిన్ ఓబర్ ఏకైక గోల్ చేశాడు. ఆస్ట్రియా పలుమార్లు గోల్‌పోస్ట్‌కు దగ్గరగా వచ్చినా ఫ్రాన్స్ దానిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఈ మ్యాచ్‌లో ఫ్రాన్స్ సూపర్ స్టార్ కిలియన్ ఎంబాపె ముక్కుకు గాయమవడంతో అతడు పలు మ్యాచ్‌ల దూరమయ్యే అవకాశమున్నట్టు సమాచారం.



# స్నేహిత్‌కు కాంస్యం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: రష్యా వేదికగా జరుగుతున్న బ్రిక్స్ గేమ్స్‌లో భారత యువ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ ఎస్ఎఫ్ఆర్ స్నేహిత్ కాంస్య పతకంతో మెరిశాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో స్నేహిత్ 0-3(9-11, 8-11, 6-11)తో కిరిల్ షచ్కోవ్(రష్యా) చేతిలో ఓడి కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. అంతకుముందు జరిగిన క్వార్టర్స్‌లో స్నేహిత్ 3-2(11-2, 11-8, 6-11, 10-12, 11-8)తో భారత్‌కే చెందిన జీత్‌చంద్రను ఓడించాడు.



# నీరజ్‌కు పసిడి పతకం

▶▶ పావో నుర్మి గేమ్స్

టుర్కు(ఫిన్‌లాండ్): భారత స్టార్ జావెలిన్‌త్రోయర్ నీరజ్ చోప్రా..అద్భుత ప్రదర్శన దిగ్విజయంగా కొనసాగుతున్నది. ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు ముందు నీరజ్ మరోమారు సత్తాచాటాడు. పావో నుర్మి గేమ్స్‌లో నీరజ్ పసిడి పతకంతో మెరిశాడు. మంగళవారం జరిగిన జావెలిన్‌త్రో ఫైనల్లో చోప్రా బరిసెను 85.97మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. రెండేండ్ల క్రితం ఇదే టోర్నీలో రజత పతకం దక్కించుకున్న ఈ స్టార్ అథ్లెట్ ఈసారి అదరగొట్టాడు. ఇదే విభాగంలో పోటీపడ్డ ఫిన్‌లాండ్‌కు చెందిన టోనీ కెరానెన్(84.19మీ), ఒలివర్ హేలాండర్ (83.96మీ) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఇటీవలే దోహా డైమండ్ లీగ్‌లో రెండో స్థానం లో నిలిచిన నీరజ్.. ఫెడరేషన్‌కప్ భువనే శ్వర్)లో స్వర్ణం సాధించాడు. అయితే తొడకండరాల గాయంతో దాదాపు నెల రోజుల పాటు పోటీలకు దూరంగా ఉన్నాడు.



# అర్జున్ ఖాతాలో మరో టైటిల్

## స్టెపన్ అవగ్యన్ మెమోరియల్ విజేత

జెర్ముక్: తెలంగాణ యువ చెస్ ఆటగాడు అర్జున్ ఇరిగేసి ఖాతాలో మరో ప్రతిష్టాత్మక టైటిల్ చేరింది. అర్మేనియాలోని జెర్ముక్ వేదికగా జరిగిన స్టెపన్ అవగ్యన్ మెమోరియల్ చెస్ టోర్నమెంట్‌లో అర్జున్ విజేతగా నిలిచాడు. మంగళవారం ముగిసిన 9వ రౌండ్‌లో నల్లపావులతో బరిలోకి దిగిన అర్జున్.. అర్మేనియాకే చెందిన పెట్రొస్యన్‌తో గేమ్‌ను 43 ఎత్తుల్లో డ్రా చేసుకుని 6.5 పాయింట్లతో టైటిల్ నెగ్గాడు. ఈ టోర్నీలో 9 గేమ్స్ ఆడిన అర్జున్.. నాలుగింటిలో గెలిచి ఐదు గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. పెట్రొస్యన్‌తో మ్యాచ్ కంటే ముందే రష్యా ఆటగాడు వోలోడర్ ముర్జిన్‌ను ఓడించి మరో రెండు రౌండ్లు ఉండగానే టైటిల్ ఖాయం చేసుకున్నాడు. తాజా విజయంతో ప్రపంచ చెస్ లైవ్ ర్యాంకింగ్స్‌లో 2,778 పాయింట్లతో నాలుగో స్థానానికి దూసుకెళ్లాడు. కార్ల్‌సన్, నకముర, ఫాబియానో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.








# రాంచరణ్ ఆర్‌సీ 16 బ్లాక్ బస్టర్ పక్కా..

ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు బుచ్చి బాబు సాన ఈ టాలెంటెడ్ డైరెక్టర్ మెగా హీరో రాంచరణ్ 16 తెరకెక్కిస్తున్నాడు. సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీ మేకర్స్– వృద్ధి సినిమాస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి ఉప్పెన సినిమాలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించాడని తెలిసిందే. రాయనం పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. బుచ్చి బాబు తెరకెక్కిస్తున్న తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించి ఓ ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి చెప్పిన మాటలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తప్ప మరెవరూ నటించలేరు. బుచ్చి బాబు అద్భుతమైన కథ రెడీ చేశాడని.. రాంచరణ్ ఆర్‌సీ 16 ప్రాజెక్ట్ ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్‌గా నిలవడం ఖాయమన్నాడు విజయ్ సేతుపతి. మక్కళ్ సెల్వన్ తాజా కామెంట్స్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు రాంచరణ్ అభిమానులు. బాక్సాఫీస్ వద్ద సుకుమార్, బుచ్చిబాబు, మైత్రీ మూవీ మేకర్స్, రాంచరణ్ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఆర్‌సీ 16పై అంచనాలు భారీగానే ఉన్నాయి. సుకుమార్ డైరెక్షన్‌లో రాంచరణ్ నటించిన రంగస్థలం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన బుచ్చిబాబు ఈ చిత్రానికి డైరెక్టర్ కావడంతో సూపర్ హైప్ క్రియేట్ అవుతోంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. రాంచరణ్ కథానుగుణంగా ఉత్తరాంధ్ర మాండలికంలో మాట్లాడతాడట.

# నాలుగు సినిమాల్లో మూడు ప్రభాస్‌వే

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ సలార్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే 2023 డిసెంబర్ 22న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. మరోవైపు సలార్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో కూడా తన హవా ఏంటో చూపించింది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో కూడా సలార్ ఫీవర్ కొనసాగుతూ.. నెట్‌ఫ్లిక్స్ ఇండియా చార్ట్స్‌లో అత్యధిక వ్యూయర్‌షిప్‌తో నంబర్ 1 స్థానంలో నిలిచింది. తాజాగా అరుదైన ఫీట్ సలార్ ఖాతాలో చేరిపోయింది. సలార్ ఇన్‌స్టాగ్రామ్ పేజీలో 246%ఖ% ఫాలోవర్లతో అరుదైన రికార్డు నమోదు చేసింది. ఈ రికార్డు నమోదు చేసిన నాలుగో సినిమాగా సలార్ నిలువగా.. 2898 ఫాలోవర్లతో మూడో స్టానంలో నిలిచింది. సోషల్ మీడియా పేజీల్లో ఫాలోవర్లు అత్యధికంగా సంపాదించుకున్న నాలుగు సినిమాల్లో మూడు సినిమాలు ప్రభాస్ కావడం విశేషం. ప్రభాస్ సినిమాలకు క్రేజ్ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పేందుకు ఈ ఒక్క విషయం చాలంటున్నారు నెటిజన్లు, మూవీ లవర్స్. సలార్ నెట్‌ఫ్లిక్స్ టాప్ 10 గ్లోబల్ చార్ట్స్ (నాన్ ఇంగ్లీష్ కేటగిరి)లో మూడో స్థానంలో నిలిచింది. మరోవైపు ఓటీటీలో రిలీజైన తొలి వారంలోనే వరల్డ్‌వైడ్‌గా ఈ స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న తెలుగు సినిమాగా టాప్‌లో నిలిచి హాట్‌టాపిక్‌గా మారింది. ప్రభాస్ ప్రస్తుతం ఈ క్రేజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2లో నటిస్తున్నాడని తెలిసిందే. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జగపతి బాబు, పృథ్వీరాజ్ సు ...కుమారన్ , బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. హొంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించారు.



# 25 ఏళ్ల తర్వాత రెహమాన్, ప్రభుదేవా కాంబో రిపీట్




భారతీయ చిత్ర పరిశ్రమలో పరిచయం అక్కర్లేని పేర్లు ఏఆర్ రెహమాన్, ప్రభుదేవా. ఒకరు తన సంగీతంతో ఆస్కార్ అవార్డు అందుకోగా.. మరోకరు తన డ్యాన్స్‌తో ఇండియా మొత్తం అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక వీరిద్దరూ కాంబినేషన్‌లో వచ్చిన ప్రేమికుడు, లవ్ బర్డ్స్ తదితర చిత్రాలు బ్లాక్ అందుకున్నాయి. అయితే దాదాపు 25 ఏళ్ల తర్వాత ఏఆర్ రెహమాన్, ప్రభుదేవా కలిసి సినిమా చేయబోతున్నారు. ప్రభుదేవ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం మూన్ వాక్ ఈ సినిమాకు మనోజ్ ఎన్ఎస్ దర్శకత్వం వహిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు. తాజాగా ఈ మూవీ మోషన్ పోస్టర్‌ను రెహమాన్ ఎక్స్ వేదికగా విడుదల చేశాడు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభుదేవాతో పాటు, యోగి బాబు, అజు వర్గీస్, అర్జున్ అశోక్, చాట్స్, నిష్మా, సుస్మితతో పాటు ఇతర ప్రముఖ తారలు నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చెన్నైలో జరుగుతోంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని పాన్ ఇండియన్ సినిమాగా విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రాన్ని మనోజ్ ఎన్ఎస్, దివ్య మనోజ్, ప్రవీణ్ ఇలాక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# దుల్కర్ 'లక్కీ భాస్కర్' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్ గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ శ్రీమతి గారు అనే రొమాంటిక్ మెలోడిని మేకర్స్ విడుదల చేశారు. కోపాలు చాలండి శ్రీమతి గారు.. కొంచెం కూల్ అవ్వండి మేడం గారు. చామంతి నవ్వే విసిరే మీరు. కసిరేస్తూ ఉన్న బావున్నారు. అంటూ భార్య భర్తల మధ్య ఉండే రిలేషన్‌పై ఈ పాట ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించగా.. విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్ కలిసి పాడరు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు. ఇక ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ బ్యాంకు ఉద్యోగిగా కనిపించబోతున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# సల్మాన్ ఖాన్ టీం తొలి షెడ్యూల్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం 'సికందర్' కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అప్‌డేట్ రానే వచ్చింది. సికందర్ షూటింగ్ ఇవాళ ముంబైలో గ్రాండ్‌గా షురూ అయింది. యాక్షన్ సీన్ షూట్‌లో భాగంగా ఎయిర్ సీక్వెన్స్ చిత్రీకరణతో షూటింగ్ మొదలైంది. తొలి షెడ్యూల్ జులై మొదటివారానికి పూర్తవనుంది. అనంతరం ఎస్‌కే 23 షూట్‌లో జాయిన్ కానున్నాడు ఏఆర్ మురుగదాస్. సికిందర్‌ను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటించనున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. సముద్ర మట్టానికి 33 వేల అడుగుల ఎత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌లో సల్మాన్ ఖాన్‌పై వచ్చే సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రం 200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్.




# 'కల్కి' సినిమాపై నెగెటివ్ కామెంట్స్..
## యూట్యూబర్‌పై విరుచుకుపడ్డ విశ్వక్?సేన్

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'కల్కి'. ఈ సినిమాపై నెగెటివ్ కామెంట్స్ చేసిన ఓ యూట్యూబర్ పై టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్?సేన్ విరుచుకుపడ్డాడు. బార్బెల్ పేరుతో యూట్యూబ్ ఛానల్ రన్ చేస్తున్న ఒక తెలుగు యూట్యూబర్ కల్కి సినిమాపై రీసెంట్‌గా నెగిటివ్ కామెంట్స్ చేశాడు. అయితే ఈ కామెంట్స్‌పై యువ నటుడు విష్వక్ సేన్ మండిపడ్డారు. ఈ మేరకు తన ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. సినిమాలు రిలీజ్ కూడా అవకముందే చెంబులు పట్టుకొని కొందరూ బయలుదేరుతున్నారు. యూట్యూబ్?లో మీ ఆదాయం పెంచుకోవడం కోసం వేల కుటుంబాలు నడుస్తున్న సినిమా ఇండస్ట్రీతో మజాక్?లు అయిపోయాయి మీకు. వీడు ఒక పది నిమిషాల షార్ట్ ఫిల్మ్ తీస్తే చూద్దాం.. లేదంటే అడ్రస్ తప్పిపోయిన వాళ్లు అనుకుని ఇగ్నోర్ చేద్దాం.. ఇలా విమర్శలు చేసే వారంతా కూడా ఓ పది నిమిషాల షార్ట్ ఫిల్మ్ తీయండి. అప్పుడు మీకు, మీ ఒపీనియన్?కు కాస్త గౌరవం ఉంటుంది. మన చుట్టూ ఉన్న కొంత మంది పైరసీ కంటే డేంజర్. సినిమా కోసం ఇక్కడ చిందించే రక్తం, చెమటను, ఎంతో మందికి జీవనోపాధిని ఇస్తున్న ఈ ఇండస్ట్రీని అందరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను" అంటూ రాసుకొచ్చాడు విశ్వక్ సేన్. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.





# అదీ అసలు కారణం!

తెలుగులో అరంగేట్రం చేసిన తొలినాళ్లలో యువతరంలో మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది పంజాబీ భామ తాప్సీ. అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఓ వెలుగువెలిగిన ఆమె.. ఆ తర్వాత బాలీవుడ్‌కు మకాంను మార్చింది. దక్షిణాది చిత్రాలకు భిన్నంగా హిందీలో ప్రయోగాత్మక, సామాజిక సందేశాత్మక కథాంశాలకు పెద్దపీట వేస్తూ అనతికాలంలోనే తన ప్రతిభను చాటుకుంది. హిందీ చిత్రసీమలో తనకు వరుసగా అవకాశాలు రావడానికి కారణాలేమిటో ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చెప్పింది తాప్సీ. ప్రీతీ జింటాతో నాకు చాలా దగ్గరి పోలికలు కనిపిస్తాయి. ముఖకవళికలు కూడా అలాగే ఉంటాయి. ఆమెకు నేను న్యూ వెర్షన్ అని చెప్పొచ్చు. అందుకే నాకు బాలీవుడ్‌లో మంచి అవకాశాలు దక్కాయి. ప్రీతీ జింటా ఎప్పుడూ పాజిటివ్ దృక్పథంతో కనిపిస్తారు. స్క్రీన్‌మీద ఆమె చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు. వ్యక్తిగతంగా కూడా నేను ఆమెను స్ఫూర్తిగా తీసుకుంటాను. ప్రీతి జింటా మాదిరిగానే మంచి సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తాను' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ హిందీలో మూడు చిత్రాలతో బిజీగా ఉంది.

